# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 1 సంచిక : 127 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల సోమవారం 12 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 127 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA MON 12 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్...

### తెలంగాణతో న్యాయపోరాటానికి ఏపీ సిద్ధం

- పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో తెలంగాణ పిటిషన్
- నేడు విచారణ నేపథ్యంలో న్యాయ బృందంతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష
- వృథాగా పోయే గోదావరి నీటిని వాడుకోవడమే లక్ష్యమని ఏపీ వాదన
- ఇది ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధమంటూ తెలంగాణ తీవ్ర అభ్యంతరం
- అన్ని అనుమతుల తర్వాతే ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేసిన ఏపీ

పెన్ పవర్ డెస్క్:పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం (జనవరి 12న) విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ కేసులో రాష్ట్రం

వివరాలు 2లో..

## నేడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

- విజన్ 2047, ఆదాయార్జన మార్గాలపై కీలక సమీక్ష
- రెవెన్యూ శాఖ సేవలు, ఆస్తుల భద్రతపై అధికారులకు దిశానిర్దేశం
- వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు
- సమావేశం అనంతరం సంక్రాంతికి నారావారిపల్లెకు సీఎం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర పాలన, ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా సోమవారం నాడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు కూడా వర్చువల్ విధానంలో హాజరు కానున్నారు.సమావేశం ప్రారంభంలో, రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ), 2047 విజన్‌లోని 10 సూత్రాలపై అధికారులు ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. అనంతరం ఆదాయార్జన మార్గాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల పురోగతి, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణ, ఫైళ్ల పరిష్కారం, ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై సీఎం సమీక్ష జరుపుతారు.ముఖ్యంగా రెవెన్యూ శాఖ పనితీరుపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించనున్నారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, భూముల సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రజల ఆస్తులకు పటిష్ఠ భద్రత కల్పించే విధానంపైనా

చర్చిస్తారు. వీటితో పాటు కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' పథకంపై కూడా సమీక్షించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం, సాయంత్రం సీఎం చంద్రబాబు సంక్రాంతి పండుగ కోసం తన స్వగ్రామం నారావారిపల్లెకు బయలుదేరి వెళతారు.

## ఇండియాలో భారీ దాడులకు కుట్ర..?

### ఒకరిద్దరూ కాదు.. ఏకంగా 1000 మంది సూసైడ్ బాంబర్లు రెడీ..!



పెన్ పవర్ డెస్క్:కరుడుగట్టిన ఉగ్రవాది, జైష్-ఎ-మొహమ్మద్ టెర్రర్ గ్రూప్ చీఫ్ మసూద్ అజార్‌కు సంబంధించిన ఓ ఆడియో రికార్డ్ బయటపడింది. ఇండియాపై పీకలదాకా విషం నింపుకుని ఉండే మసూద్ ఎప్పటిలాగే ఈ ఆడియోలో భారత్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఏ క్షణంలోనైనా భారీ సంఖ్యలో భారత్‌పై ఆత్మాహుతి దాడులకు సిద్ధంగా ఉన్నామన్నాడు. ఒకరిద్దరూ కాదు.. ఇండియాపై దాడికి 1000 మందికి పైగా సూసైడ్ బాంబర్లు రెడీగా ఉన్నారని పేర్కొన్నాడు.

వివరాలు 2లో..

## ఔరా సైబర్ నేరగాళ్లు..! సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ భార్యకే కుచ్చుటోపీ!



- సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ భార్య ఊర్మిళ
- స్టాక్ మార్కెట్ లాభాల ఆశచూపి రూ.2.58 కోట్లు స్వాహా
- వాట్సాప్ గ్రూపులో చేర్చి, నకిలీ యాప్‌తో మోసగించిన కేటుగాళ్లు
- మోసం కోసం భర్త బంగారాన్ని కూడా తాకట్టు పెట్టిన బాధితురాలు
- ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేస్తున్న సైబర్ క్రైమ్ పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఇటీవల ఓ మాజీ ఐపీఎస్ అధికారి భార్య సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయారన్న వార్త వెలుగులోకి వచ్చింది. అయితే, ఆ మాజీ ఐపీఎస్ అధికారి సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అని,

వివరాలు 2లో..

## పవన్ వారి కోసమే వేషం మార్చుకున్నారు

- పవన్ సనాతన ధర్మం పాటించడం రాజకీయ వ్యూహమేనన్న నారాయణ
- మోదీ, అమిత్ షా మెప్పు కోసమే ఈ నినాదం అని విమర్శ
- మూడు పెళ్లిళ్లు చేసుకున్న వ్యక్తికి ఆ ధర్మంపై మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్య
- గతంలో తనను కమ్యూనిస్టుగా చెప్పుకున్నారని గుర్తు చేసిన నారాయణ
- ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా చేయడం రాష్ట్రానికి దురదృష్టకరం అని ?లివీలిచప



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల కాలంలో సనాతన ధర్మాన్ని ప్రచారం

వివరాలు 2లో..

## సాధికారత అంటూనే ఒవైసీ మహిళలపై ఆంక్షలు విధిస్తున్నారు



- హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని అవుతారన్న ఒవైసీ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్ర స్పందన
- ముందు మీ పార్టీకి బురఖా ధరించిన మహిళను అధ్యక్షురాలిని చేయాలని సవాల్
- ఎంఐఎం పార్టీ ఎంతమంది ముస్లిం మహిళలకు టికెట్లు ఇచ్చిందో చెప్పాలని ప్రశ్న
- ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు బీజేపీ న్యాయం చేసిందని వెల్లడి

వివరాలు 2లో..

## రాజధానిపై జగన్ చేసిన కామెంట్లపై యనమల కౌంటర్

- రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికే రాజధానిపై జగన్ కుట్రలు
- అమరావతికి నిధులు రాకుండా అడ్డుకునే ప్రయత్నమని మండిపాటు
- అసంబద్ధ ప్రకటనలతో జగన్ ప్రజల్లో నవ్వుల పాలవుతున్నాడని విమర్శలు



పెన్ పవర్ డెస్క్:రాజ్యాంగంలో 'క్యాపిటల్' అనే పదమే లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ చెప్పడం విడ్డూరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఇది ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజధాని అంశంపై జగన్ గందరగోళంలో ఉన్నారని చెప్పారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అమరావతి రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలు అవసరమన్న జగన్.. ఆ తర్వాత ముఖ్యమంత్రిగా మూడు రాజధానుల సిద్ధాంతాన్ని తెచ్చారని గుర్తుచేశారు.ఒకే అంశంపై మూడు వేర్వేరు సందర్భాల్లో మూడు వేర్వేరు మాటలు చెప్పారని యనమల ఆరోపించారు. అమరావతి నదీ తీరంలో ఉండకూడదని జగన్ అన్నారని గుర్తుచేస్తూ.. ప్రపంచంలోని అనేక జాతీయ రాజధానులు, ప్రధాన నగరాలు నదీ తీరాలపైనే అభివృద్ధి చెందాయనే విషయం జగన్ తెలుసుకోవాలన్నారు. నీటి వనరులు, వాణిజ్యం, రవాణా వంటి కీలక అవసరాల కారణంగా నదీ పరివాహక ప్రాంతాల్లోనే రాజధానులు ఏర్పడ్డాయని

వివరాలు 2లో..

## మహిళపై దాడి కేసు... విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు

- విశాఖలో మహిళపై దాడి కేసును వేగంగా ఛేదించిన పోలీసులు
- నిందితుడికి మానసిక సమస్యలు ఉన్నాయని ప్రాథమిక నిర్ధారణ
- అతడికి చికిత్స అందించాలని కోరిన బాధితురాలు
- విశాఖ బ్రాండ్ ఇమేజ్‌తో ఆడుకుంటే చర్యలు తప్పవని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలో ఓ మహిళపై జరిగిన దాడి కేసును గంటల వ్యవధిలోనే ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్న నగర పోలీసుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. స్పష్టమైన ఆధారాలు లేకపోయినా, కేసును ఛేదించడంలో పోలీసులు చూపిన

వివరాలు 2లో..

## ఆళ్లగడ్డలో గోవుల అక్రమ రవాణా గుట్టురట్టు.. అర్ధరాత్రి రంగంలోకి దిగిన ఎమ్మెల్యే అఖిలప్రియ



- నంద్యాల జిల్లాలో భారీ గోవుల అక్రమ రవాణా గుట్టురట్టు
- అర్ధరాత్రి రంగంలోకి దిగి కంటైనర్లను అడ్డుకున్న ఎమ్మెల్యే అఖిలప్రియ
- 5 కంటైనర్లలో బంధించిన 350కి పైగా గోవులను రక్షించిన వైనం
- తెలంగాణ నుంచి కడపకు తరలిస్తుండగా పట్టుకున్న వైనం
- ఈ అక్రమ రవాణాపై లోతైన దర్యాప్తుకు పోలీసులకు ఆదేశం

పెన్ పవర్ డెస్క్:నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో గోవుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టయింది. స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అర్ధరాత్రి సమయంలో స్వయంగా రంగంలోకి దిగి ఐదు కంటైనర్లలో అక్రమంగా తరలిస్తున్న వందలాది గోవులను రక్షించారు. ఈ ఘటన జాతీయ రహదారిపై తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే, తెలంగాణ నుంచి కడప జిల్లాకు భారీ కంటైనర్లలో గోవులను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం ఎమ్మెల్యే అఖిలప్రియకు అందింది. దీంతో ఆమె

వివరాలు 2లో..

## రిపబ్లిక్ డే వేడుకల కోసం 1275 కిలోల చికెన్ ఆర్డర్..

- ఢిల్లీలో ఘనంగా జరగనున్న వేడుకలు
- విమానాలను పక్షులు ఢీ కొట్టకుండా ఏర్పాట్లు
- ఎర్రకోట, జామా మసీద్ ప్రాంతాల్లో పక్షులకు ఆహారంగా చికెన్



పెన్ పవర్ డెస్క్:రిపబ్లిక్ డే వేడుకలకు దేశ రాజధాని ఢిల్లీ ముస్తాబవుతోంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఢిల్లీవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. కర్తవ్య పథ్‌లో జరిగే పరేడ్ కోసం త్రివిధ దళాలు పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్నాయి. యుద్ధ విమానాలతో విన్యాసాల కోసం వైమానిక దళం విస్తృత సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలోనే 1275 కిలోల చికెన్ ను ఆర్డర్ పెట్టారని సమాచారం.రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా వైమానిక దళం ఆకాశంలో చేసే విన్యాసాలకు ఆటంకం కలగకుండా పక్షులకు ఆహారంగా ఇచ్చేందుకు చికెన్ ఆర్డర్ చేశారట. ఆకాశంలో ఎగిరే విమానాలను పక్షులు ఢీ కొంటే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎర్రకోట, జామా మసీద్ వంటి 20 ప్రాంతాల్లో జనవరి 15 నుంచి 26 వరకు గద్దల కోసం మాంసం విసిరే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఎడిటర్ వ్యూ

# చమురుపై ట్రంప్ కు ఈ భారీ మోజు ఎందుకో తెలుసా..!

ప్రపంచ చమురు సామ్రాజ్యాన్ని తాను శాసించాలి అన్నట్లుగా ట్రంప్ ప్రవర్తిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపైనే.. భారత్ ఎక్కడ నుంచి కొనుగోలు చేయాలో కూడా ఆయనే చెబుతారు! ఈ క్రమంలో వెనిజువెలా పై ట్రంప్ కన్నుపడింది.. ఆ దేశంపై నార్కో టెర్రరిస్టు ముద్ర వేశారు. అయితే.. ఇప్పటికే భారీగా నిల్వలున్న అమెరికా.. ఇంకా పెద్ద ఎత్తున కొనుగోళ్లకు ఎందుకు ఈ స్థాయిలో ఆసక్తి చూపిస్తుందనేది ఆసక్తిగా మారింది. దీనికి పలు కారణాలు తెరపైకి వస్తున్నాయి.

అవును... తన మాట వింటే ముద్దులు, లేకపోతే గుద్దులు అన్నట్లుగా ప్రపంచం దేశాలపై పడిపోతున్న ట్రంప్ ఇటీవల వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సెలియా ఫ్లోరెస్ ను అరెస్ట్ చేసి ప్రపంచాన్ని నివ్వెరపోయేలా చేశారు. ఆపై ఆ దేశపు చమురు నిల్వలు పూర్తిగా, నిరవధికంగా తమ ఆధీనంలోనే ఉంటాయని ప్రకటించారు. ఈ స్థాయిలో వెనిజువెల పై ట్రంప్ కన్ను వేయడానికి గల కారణం.. ఈ భూమ్మీద అత్యధిక చమురు నిల్వలు అక్కడే ఉండటం!వాస్తవానికి ప్రపంచంలో అత్యధికంగా చమురు ఉత్పత్తి అమెరికాలోనే జరుగుతుంది. ఇందులో భాగంగా... గత ఏడాది రోజుకి 1.34 కోట్ల బ్యారెళ్ల క్రూడాయిల్ ను ఆ దేశం అమ్మగలిగింది. అయినప్పటికీ ఇతర దేశాల నుంచి పెద్ద ఎత్తున చమురు కొనాలని ట్రంప్ పంతం పట్టుకుంటున్నారు. ఇందులో భాగంగా... గత ఏడాదిలో సుమారు 20 లక్షల బ్యారెళ్లను కొనుగోలు చేసింది. అయినప్పటికీ ట్రంప్ ఆశ చావడం లేదు. అందుకు కారణం.. హెవీ క్రూడ్, లైట్ క్రూడ్ ఆయిల్ అమ్మకాలు, కొనుగోళ్లలో ఉన్న తేడా కూడా!వాస్తవానికి 1970లలో అధిక చమురు ధరలు, కొరత కారణంగా అమెరికా ఉత్పత్తి చేసిన దానికంటే ఎక్కువ చమురును వినియోగించింది. అప్పటి నుండి అమెరికా "ఇంధన స్వాతంత్ర్యం" విధానంపై దృష్టి సారించిందని చెబుతారు. పైగా వైశాల్యం దృష్ట్యా చూస్తే అమెరికా చాలా పెద్దది. ఈ క్రమంలో.. అలాస్కా నుండి తూర్పు తీరానికి చమురును రవాణా చేయడం కంటే.. అలాస్కా నుండి ఆసియాకు ముడి చమురును ఎగుమతి చేస్తూ.. దక్షిణ అమెరికా నుండి తూర్పు తీరానికి ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది.

ఇదే సమయంలో... అమెరికా ఉత్పత్తి చేసే 'లైట్ క్రూడ్' విలువ ఎక్కువ. దీంతో.. వాళ్లు ఉత్పత్తి చేసే తేలికపాటి ముడి చమురును అధిక ధరకు విదేశాలకు అమ్మి.. విదేశాల్లో దొరికే 'హెవీ క్రూడ్'ను తక్కువ ధరకే కొంటోంది. అందుకు గల కారణం.. హెవీ క్రూడ్ ను శుద్ధి చేసే అత్యాధునిక సాంకేతిక పరిజానం కలిగిన రిఫైనరీలు అమెరికాలో ఉన్నాయి. ఇవి వెనుజెవెలా వంటి దేశాలకు అందుబాటులో లేవు. దీంతో.. అక్కడ నుంచి హెవీ క్రూడ్ ను దిగుమతి చేసుకుని, దాన్ని లైట్ క్రూడ్ గా మార్చి ఎక్కువ ధరకు అమ్ముతుందన్నమాట!

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్...

- మొదటి పేజి తరువాయి

తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని, ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని వెంటనే న్యాయవాదుల బృందానికి అందించాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఏటా గోదావరి నది నుంచి సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులో నుంచి కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకునే హక్కు గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (+ఔఙు) అవార్డు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు."మేం స్నేహ హస్తం అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేలా కోర్టుకు వెళ్లడం విచారకరం" అని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసిపోతున్న నీటిని కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి వాడుకోవడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని, కేవలం మిగులు వరద జలాలను మాత్రమే వినియోగించుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, వారి సూచనల మేరకు మార్పులు చేస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కోసం పిలిచిన టెండర్లు కేవలం ప్రాథమిక సన్నాహక చర్యలు మాత్రమేనని, అన్ని చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాతే ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతవారం తేల్చిచెప్పారు. ఏపీ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన అని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల వాదనల మధ్య సుప్రీంకోర్టు విచారణ కీలకంగా మారింది.

# సాధికారత అంటూనే ఒవైసీ మహిళలపై ఆంక్షలు విధిస్తున్నారు

భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారంటూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావడం గురించి కలలు కనే ముందు, బురఖా ధరించిన మహిళను మీ పార్టీకి అధ్యక్షురాలిగా నియమించే ధైర్యం చూపాలని ఆయన ఒవైసీకి సవాల్ విసిరారు.ఆదివారం నాడు 'ఎక్స్' వేదికగా బండి సంజయ్ ఈ మేరకు స్పందించారు. "ఎంఐఎం పార్టీ ఇప్పటివరకు ఎంతమంది ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే లేదా ఎంపీ టికెట్లు ఇచ్చింది? పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకునే పదవుల్లో ఎంతమంది మహిళలు ఉన్నారు?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం నినాదాలతో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినట్టు కాదని విమర్శించారు. 2018 ఎన్నికల్లో పాతబస్తీలో అక్బరుద్దీన్ ఒవైసీపై బీజేపీ తరఫున షాజాదీ సయ్యద్‌ను నిలబెట్టామని, అప్పుడు ఆమెను బెదిరించి ఓడించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆమె జాతీయ మైనారిటీ కమిషన్‌లో సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. సాధికారత గురించి మాట్లాడే ఒవైసీ, పార్టీలోనూ, ఇంట్లోనూ మహిళలపై ఆంక్షలు విధిస్తారని సంజయ్ విమర్శించారు.

ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళల పేరిట సంక్షేమ పథకాలు, గ్యాస్ కనెక్షన్లు, గృహాలు వంటి సంస్కరణలతో ముస్లిం మహిళలకు నిజమైన సాధికారతను అందించింది బీజేపీ ప్రభుత్వమేనని బండి సంజయ్ పేర్కొన్నారు. చాలామంది ముస్లిం మహిళలు ప్రధాని మోదీని తమ సోదరుడిగా భావిస్తున్నారని తెలిపారు.

భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి సమాన హోదా కల్పించిందని, అందుకే పాకిస్థాన్‌లా కాకుండా ఇక్కడ హిజాబ్ ధరించిన మహిళ కూడా ప్రధాని కాగలరని అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# రాజధానిపై జగన్ చేసిన కామెంట్లపై యనమల కౌంటర్

- మొదటి పేజి తరువాయి

యనమల చెప్పారు. డాన్యూబ్ నది తీరం వెంబడి నాలుగు దేశాల రాజధానులు (ఆస్ట్రియా, స్లోవేకియా, హంగేరీ, సెర్బియా) ఉన్నాయని ఆయన గుర్తుచేశారు.నైల్ నదిపై కైరో, థేమ్స్‌పై లండన్, సైన్‌పై పారిస్, పోటోమాక్‌పై వాషింగ్టన్ డీసీ వంటి రాజధానులు ఉన్నాయని చెప్పారు. అయితే, జగన్ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి చెందకూడదనేదేనని యనమల ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పెట్టుబడులు, నిధులు రాష్ట్రానికి రాకూడదన్నదే జగన్ లక్ష్యమని మండిపడ్డారు. అమరావతి అభివృద్ధి జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి, సమగ్ర అభివృద్ధికి బలమైన ఎకోసిస్టమ్ ఏర్పడుతుందని చెప్పారు. ఇది జగన్ కు ఇష్టం లేకపోవడం దురదృష్టకరమని యనమల విమర్శించారు.

# ఇండియాలో భారీ దాడులకు కుట్ర..?

- మొదటి పేజి తరువాయి

తన గ్రూపులోని సూసైడ్ బాంబర్ల సంఖ్యను బహిర్గతం చేస్తే ప్రపంచం షాక్‌కు గురి అవుతుందన్నాడు. ఈ వ్యక్తులు దాడులు చేసి వారి లక్ష్యాన్ని సాధించడానికి చాలా ప్రేరేపించబడ్డారనిపేర్కొన్నాడు. అయితే, ఈ ఆడియో రికార్డింగ్ ఎప్పుడు..? ఎక్కడ..? రికార్డ్ చేశారనే దానిపై క్లారిటీ లేదు. ఈ ఆడియో రికార్డ్ వైరల్ కావడంతో భారత నిఘా వర్గాలు అలర్ట్ అయ్యాయి. ఆ ఆడియో క్లిప్‌పై ఆరా తీస్తున్నాయి. మరోవైపు సరిహద్దుల్లో భద్రతను కట్టదిట్టం చేశారు. 2001 భారత పార్లమెంటుపై దాడి, 2008 ముంబై దాడులు, 2016 పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై ఎటాక్, 2019 పుల్వామా ఆత్మాహుతి బాంబు దాడి వంటి అనేక ప్రధాన దాడుల మాస్టర్ మైండ్ మసూద్ అజార్. ఇప్పటికే భారత్ అతడిని మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించింది. 2019లో ఐక్యరాజ్యసమితి కూడా అజార్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా గుర్తించింది. భారత సైన్యం మసూద్‌ను అరెస్ట్ చేయగా..1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ×జ-814 హైజాక్ చేసి ఉగ్రవాదులు అతడిని విడిపించారు. ఆ తర్వాత జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ స్థాపించి భారత్‌లో ఎన్నో దాడులకు కుట్రలు చేశాడు అజార్.

# ఔరా సైబర్ నేరగాళ్లు..! సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ భార్యకే కుచ్చుటోపీ!

- మొదటి పేజి తరువాయి

బాధితురాలు ఆయన భార్య ఊర్మిళ అని తెలియడంతో ఈ ఘటన అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో ఆమె నుంచి సైబర్ కేటుగాళ్లు ఏకంగా రూ.2.58 కోట్లు కాజేశారు.వివరాల్లోకి వెళితే.. ఊర్మిళ వాట్సప్‌కు సైబర్ నేరగాళ్ల నుంచి ఓ మెసేజ్ వచ్చింది. తాము సూచించిన విధంగా స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే అతి తక్కువ సమయంలోనే అత్యధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. అనంతరం ఆమెను 'స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్స్ఛేంజ్ 20' అనే వాట్సాప్ గ్రూపులో చేర్చారు. ఈ గ్రూప్‌లో దినేష్ సింగ్ అనే వ్యక్తి, తాను చెప్పినట్లు చేస్తే 500 శాతం లాభాలు ఖాయమని, కొన్ని స్క్రీన్‌షాట్లు పంపి నమ్మించాడు. అతనికి సహకరిస్తూ, అదే ముఠాకు చెందిన ప్రియసఖి అనే మహిళ తనకు కూడా లాభాలు వచ్చాయంటూ గ్రూప్‌లో పోస్టులు పెట్టింది.వీరి మాయ మాటలు నమ్మిన ఊర్మిళ, యాపిల్ యాప్ స్టోర్ నుంచి 'వీజఖ×జ్ జవీ' అనే నకిలీ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. అనంతరం డిసెంబర్ 24 నుంచి జనవరి 5 మధ్య కాలంలో పలు దఫాలుగా రూ.2.58 కోట్లను నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశారు. ఇందుకోసం తన వద్ద ఉన్న బంగారంతో పాటు, భర్త లక్ష్మీనారాయణకు చెందిన బంగారాన్ని కూడా ఆమె తాకట్టు పెట్టడం గమనార్హం. యాప్‌లో లాభాలు కనిపిస్తున్నా, డబ్బును వెనక్కి తీసుకునే (విత్‌డ్రా) ఆప్షన్ లేకపోవడంతో తాను మోసపోయానని ఆమె గ్రహించారు.

వెంటనే బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు, ఊర్మిళ పంపిన డబ్బును సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాలకు మళ్లించినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఆ ఖాతాలను గుర్తించి, నిందితులను పట్టుకునే పనిలో ఉన్నామని పోలీసులు తెలిపారు.

# మహిళపై దాడి కేసు... విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

చొరవ, వృత్తి నైపుణ్యం ప్రశంసనీయమని కొనియాడారు. ఇదే సమయంలో, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు భంగం కలిగించేలా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.వివరాల్లోకి వెళితే, రెండు రోజుల క్రితం విశాఖ నగరంలోని జగదాంబ సెంటర్ వద్ద విజయదుర్గ అనే మహిళపై ఓ వ్యక్తి దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ ఘటనపై ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పాటు, పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణం స్పందించిన పోలీసులు, రంగంలోకి దిగి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఎలాంటి బలమైన ఆధారాలు లేనప్పటికీ, తమ నైపుణ్యంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అయితే, ప్రాథమిక విచారణలో నిందితుడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని తేలింది.

ఈ పరిణామంపై బాధితురాలు విజయదుర్గ పోలీసుల పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం ఇచ్చిన వెంటనే వారు స్పందించిన తీరు అద్భుతమని చెప్పారు. అనంతరం ఆమె స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, నిందితుడిని చూసి అతను మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్లు నిర్ధారించుకున్నారు. ఈ నేపథ్యంలో, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని, బదులుగా మానసిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని పోలీసులకు ఆమె విజ్ఞప్తి చేయడం గమనార్హం.

ఈ మొత్తం ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విశాఖలో శాంతిభద్రతలు ఎంత అద్భుతంగా ఉన్నాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. మహిళల భద్రత విషయంలో విశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రజల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులకు సూచించారు. చిన్న చిన్న ఘటనలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తూ, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# పవన్ వారి కోసమే వేషం మార్చుకున్నారు

- మొదటి పేజి తరువాయి

చేయడంపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్‌కు వ్యక్తిగతంగా సనాతన ధర్మంపై ఎలాంటి నమ్మకం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన ఈ నినాదాన్ని భుజానికెత్తుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలైన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాల ప్రశంసలు పొందడానికే పవన్ తన వేషభాషలను మార్చుకుని సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని నారాయణ విశ్లేషించారు.పవన్ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ నారాయణ మరింత ఘాటుగా వ్యాఖ్యానించారు. సనాతన ధర్మంలో విడాకులకు స్థానం లేదని చెబుతూ, మూడుసార్లు వివాహం చేసుకున్న పవన్ కల్యాణ్ ఆ ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పవన్ జీవన విధానం సనాతన ధర్మ సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, అలాంటి వ్యక్తి దాని గురించి ప్రచారం చేసే నైతిక అర్హతను కోల్పోయారని అన్నారు. ఆయన విధానాలు, వ్యక్తిగత జీవితం ఆ ధర్మానికి వ్యతిరేకంగా ఉన్నాయని స్పష్టం చేశారు.పవన్ కల్యాణ్ ఒకప్పుడు తనది కమ్యూనిస్టు భావజాలమని చెప్పేవారని, తనతో తరచూ సమావేశమై రాజకీయ అంశాలు చర్చించేవారని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టులతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రాజకీయాల్లో అవకాశాలను బట్టి సిద్ధాంతాలు మార్చే వ్యక్తిగా పవన్‌ను అభివర్ణించారు. ఒకప్పుడు ప్రగతిశీల భావాలు పలికిన వ్యక్తి, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి

తిరోగమన భావజాలమైన సనాతన ధర్మాన్ని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ తన వైఖరిని మార్చుకోకపోతే, అభ్యుదయవాదులైన ప్రజలు ఆయనకు తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెబుతారని నారాయణ హెచ్చరించారు. తన రాజకీయ వ్యూహంలో భాగంగానే పవన్ కమ్యూనిస్టులకు దూరమై, ఇప్పుడు బీజేపీ అజెండాను అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ఆళ్లగడ్డలో గోవుల అక్రమ రవాణా గుట్టురట్టు.. అర్ధరాత్రి రంగంలోకి దిగిన ఎమ్మెల్యే అఖిలప్రియ

- మొదటి పేజి తరువాయి

వెంటనే స్పందించి, అర్ధరాత్రి ఆళ్లగడ్డ సమీపంలోని అల్ఫా ఇంజనీరింగ్ కాలేజీ వద్ద జాతీయ రహదారిపై కాపుకాశారు. వేగంగా వస్తున్న ఐదు కంటైనర్లను తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ప్రతి కంటైనర్‌లో సుమారు 70కి పైగా గోవులను ఒకదానిపై ఒకటి పడేలా, ఊపిరాడకుండా అత్యంత దారుణంగా కుక్కి తరలించడం చూసి ఆమె చలించిపోయారు. ఈ కంటైనర్లకు ఎస్కార్ట్‌గా ఒక ఇన్నోవా కారు కూడా వెళుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ, "మూగజీవాలను ఇలా నరకప్రాయంగా తరలించడం అమానుషం. ఇలాంటి అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 10 లారీలు అప్పటికే తప్పించుకుని వెళ్లిపోయాయని ఆమె తెలిపారు.

రక్షించిన 350కి పైగా గోవులను పోలీసులకు అప్పగించి, ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై లోతుగా దర్యాప్తు జరిపించాలని ఆమె ఆదేశించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, గోప్రేమికులు ఎమ్మెల్యే చర్యను ప్రశంసిస్తున్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 11: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో భట్టిప్రోలు వాసవి క్లబ్ వనితా క్లబ్ మరియు సంతూర్ సోప్స్ యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. పోటీలకు 35 మంది మహిళలు పాల్గొనగా ప్రథమ బహుమతి కే మానస ద్వితీయ బహుమతి రోజా రాణి తృతీయ బహుమతి రాసూరు కుసుమ లు కైవసం చేసుకున్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందించారు. బహుమతులను వాసవి క్లబ్ గవర్నర్ నంబూరు నాగభూషణరావు, వాసవి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,బొలిశెట్టి శ్రీనివాసరావులు అందించారు. ఈ కార్యక్రమాలను వాసవి క్లబ్ అధ్యక్షులు తూ నుగుంట్ల నాగభూషణం, కార్యదర్శి చన్న వెంకటేశ్వరరావు కోశాధికారి మెంటా జగదీష్,పెనుగొండ నాగరాజకుమారి,శిరం పద్మావతి,శిరం మాధురి దేవి లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో చందులూరి రామకోటేశ్వరరావు, బూర్లే రామ ప్రసాదు, తూనుగుంట్ల వెంకటేశ్వరగుప్త,చన్న ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల ఆరోగ్యం -- కూటమి ప్రభుత్వ బాధ్యత

### -కారంపూడి లో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన

పల్నాడు జిల్లా, కారంపూడి మండలం: స్థానిక మండల కేంద్రంలో రూ.49 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు, మాచర్ల ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానంద రెడ్డి గారితో కలిసి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కారంపూడి ప్రాంత ప్రజలకు ఈ నూతన ఆరోగ్య కేంద్రం ఎంతో మేలు చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తదుపరి ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ, లితల్లిదండ్రులు--పిల్లలు--వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందేలా ఈ కేంద్రాన్ని అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేస్తామనిలి, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల టిడిపి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే -- విద్యకు ప్రాధాన్యం

### -కారంపూడి గురుకుల పాఠశాలలో నూతన తరగతి గదులకు శంకుస్థాపన



పల్నాడు జిల్లా, కారంపూడి మండలం: స్థానిక కారంపూడి లోని గురుకుల పాఠశాలలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు , మాచర్ల శాసనసభ్యులు జులకంటి బ్రహ్మానంద రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వీరి భవిష్యత్తు మెరుగుపడేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.తదుపరి మాచర్ల ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, లివిద్యార్థుల భవిష్యత్తు నిర్మాణమే నిజమైన అభివృద్ధిలి అని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో ఆధునిక సదుపాయాలతో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయడం చాలా అవసరమని, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు ఎస్.కే.బి.యం పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...

???పెన్ పవర్, గుంటూరు, జనవరి, 11

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ఎస్.కే.బి.యం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా సి.ఎస్.ఆర్ ఫండ్ కింద ఐటీసీ కంపెనీ వారు రూ.14 లక్షల వ్యయంతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదివారం శంకుస్థాపన చేశారు.

పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,పాఠశాలల్లో భోజన సదుపాయం మరింత పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండాలంటే ప్రత్యేక డైనింగ్ హాల్ అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఐటీసీ సంస్థ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ఈ విధంగా విద్యారంగానికి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు.భవిష్యత్తులో కూడా పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ--ప్రైవేట్ భాగస్వామ్యంతో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఐటీసీ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వడ్డే ఓబన్న గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు, ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు..

## -జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా...



పెన్ పవర్,గుంటూరు, జనవరి 11 : వడ్డే ఓబన్న స్వాతంత్ర్య పోరాట యోధుడు అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. వడ్డే ఓబన్న చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జీవిత చరిత్ర గొప్ప స్ఫూర్తిదాయకం అన్నారు. జీవిత చరిత్రను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఆదర్శనీయమైన చరిత్రని కొనియాడారు. పేద ప్రజల కోసం, సామాజిక న్యాయ, సమానత్వం కోసం పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. వడ్డే ఓబన్న విగ్రహం త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. వడ్డే ఓబన్న వంటి వారిని స్మరించుకోవాలని చెప్పారు. పాఠ్యాంశంగా పెట్టాలనే సూచనను జిల్లా యంత్రాంగం తరపున ప్రభుత్వానికి సమర్పిస్తామని చెప్పారు. స్వర్ణ ఆంధ్రా 2047లో భాగంగా రాష్ట్ర ప్రజలు సంతోషంగా, సంపద, ఆరోగ్యం కలిగి ఉండాలని ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందన్నారు. అన్ని కులాలు విద్యా రంగంలోనూ, ఆర్థికంగాను ముందుకు రావాలని అమలు చేస్తుందని చెప్పారు. పథకాలు అందరికీ అందే విధంగా గుంటూరు జిల్లా యంత్రాంగం పని చేస్తుందని చెప్పారు. శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసు రత్నం మాట్లాడుతూ దేశం కోసం, బడుగు వర్గాల కోసం వడ్డే ఓబన్న పని చేశారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి స్నేహితునిగా, ప్రాణ రక్షకునిగా నిలిచారని చెప్పారు . ఓబన్న ధైర్య సాహసాలు గొప్పవని అన్నారు. ఒక కులానికే ఆపాదించకుండా ఓబన్న ఆశయాలను అమలు చేయడంలో సమష్టిగా కృషి చేయాలని కోరారు.

శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ వడ్డే ఓబన్న అంటే ధైర్యానికి ప్రతీక అన్నారు. అణచివేత, అహంకారం, అవివేకం మీద పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. సమాజంలో మంచి కోసం అందరూ కలసి కట్టుగా పని చేయాలని కోరారు. వ్యక్తులు కాదు, ఆశయం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. త్యాగానికి, స్నేహానికి ప్రతీక అన్నారు. పాఠ్యాంశంగా ఉండుటకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. గుంటూరు పట్టణంలో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటుకు గతంలోనే ప్రతిపాదించామని, దానిపై యోచన చేయాలని కోరారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి బాబు మాట్లాడుతూ వడ్డే ఓబన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ శైలజ గౌడ్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, దేవుల మల్లిఖార్జున, వెనుకొండ శ్రీనివాస్, జె.నాగేశ్వర రావు, చల్లా లీలా భాను ప్రసాద్, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# భూమి హక్కులు రైతు చేతిలో భవిష్యత్తు సురక్షితం

## -కారంపూడి మండలంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



పల్నాడు జిల్లా, కారంపూడి మండలం: మండల పరిధిలోని రైతులకు ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఒప్పిచర్ల లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు , మాచర్ల శాసనసభ్యులు జులకంటి బ్రహ్మానంద రెడ్డి తో కలిసి పాల్గొని రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ, లిరైతులకు భూహక్కులు స్పష్టంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందనిలి, పాసు పుస్తకాలు రైతుల భూముల భద్రతకు, రుణాల సదుపాయాలు పొందడానికి, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.

తదుపరి మాచర్ల ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, లిరైతు బలంగా ఉంటేనే రాష్ట్రం బలపడుతుందనిలి, రైతుల జీవిత స్థాయిని మెరుగుపర్చే దిశగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల భూములకు స్పష్టమైన రికార్డులు ఉండడం భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురుకావడం నుంచి రక్షిస్తుందన్నారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి సి 4 చైర్మన్ పంగులూరి అంజయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగ బ్రహ్మయ్య, వైస్ చైర్మన్ సత్యం, ఎంపీపీ బొల్లెడి కనకదుర్గ శ్రీనివాసరావు, సర్పంచ్ పుష్పలత శివరావు, జనసేన నాయకుడు బూస రామాంజనేయులు, రాము, సురేష్, లక్ష్మీనారాయణ,ఎంపీటీసీ పిన్నెల్లి అనంతరామయ్య, పంగులూరి లక్ష్మయ్య కిలారి పవను, చిరుమామిళ్ల శ్రీను, బొల్లెడి హరికృష్ణ,, పంగులూరి నీళ్ల అంజయ్య, కొండపల్లి అప్పారావు, అధికారులు, టిడిపి నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పందెం రాయుళ్ల ఆటలో ఉత్తమ ప్రేక్షక అవార్డు సాధించనున్న

# భక్షణ శాఖ నిజమేనా?






మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 11:

ప్రతిఏటా పందెం రాయుళ్ల కోడి పందేల ఆటలో భక్షణ శాఖ ఉత్తమ ప్రేక్షక అవార్డు సాధిస్తుందని ప్రజల అభిప్రాయం.పండుగ 3 రోజులు ఫోన్ లు ఎత్తకుండ కోడి నిద్ర పోతూ అందినకాడికి అందినంత దోచుకుంటూ ఉంటారని పందెం రాయుళ్ళు భక్షణ శాఖ పై పందేలు కట్టుకుంటున్నారు.ఎంత మంది వచ్చినా అంతమంది బరులు పెట్టుకోవటానికి బరితెగించి అనుమతులు ఇవ్వడం భక్షణ శాఖలోని కొసమెరుపు...మన రాష్ట్రంలో ఈ బరుల బరితెగింపులో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా ముందుకు వచ్చి పందేలు ఆడటం చూస్తే దేశం మొత్తం ఈ ఐక్యత ఉంటే బాగుండు అనేంతగా అసూయగా ఉంటుంది అనేదానికి అతిశయోక్తి లేదు.ప్రశ్నించినోడికి పనిష్మెంట్ అన్నట్లు ఉంటుంది సదరు భక్షణ శాఖ వ్యవహారం.మీరు మీరు కొట్టుకు చావండి మమల్ని ఎంటర్టైన్మెంట్ చేయండి అన్నట్లు ఉంటుంది భక్షణ శాఖా వ్యవహారం.పబ్లిక్ గా కోట్ల జూదాలు జరుగుతున్న పట్టించుకోని భక్షణ శాఖ సిబ్బంది, అనుమతులు లేకుండా ఎక్కడైనా పేకాట ఆడితే అర క్షణం లో ప్రత్యక్షం అవుతారు.

# విద్యాదానమే అత్యున్నతం.. బాధ్యత గలవారే రియల్ హీరోలు

**-పీవీఆర్ స్కూల్ శతజయంతి ఉత్సవాల్లో మంత్రి కీలక వ్యాఖ్యలు.-అన్నదానం ఆకలి తీరుస్తుంది.. విద్యాదానం వ్యవస్థను మారుస్తుంది.**
**-ట్రాఫిక్ కానిస్టేబుల్ నిబద్ధతకు సెల్యూట్ చేసిన మంత్రి. -పలువురు బాధితులకు పరామర్శ.**









అద్దంకి, పెన్ పవర్..
అన్నదానం ఒకరి ఆకలిని మాత్రమే తీరుస్తుందని, కానీ విద్యాదానం ఒక వ్యక్తి ఆకలితో పాటు వ్యవస్థను కూడా సరిచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన ఒంగోలు, అద్దంకి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.

**విద్యాదానంతోనే గ్రామీణ వికాసం**

ఒంగోలులోని పీవీఆర్ హైస్కూల్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. అన్నింటికీ ప్రభుత్వం వైపే చూడకుండా, సమాజాభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. నెల్లూరులో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మంత్రి నారాయణ వీఆర్సీ పాఠశాలను నిర్మించడాన్ని ఉదహరించారు. ఆర్థిక అసమానతలు తొలగించేందుకు సీఎం చంద్రబాబు 'పీ4' విధానాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. అద్దంకిలో విద్యార్థులు నడిచి వెళ్తుంటే చలించిపోయి, దాతల సహకారంతో ఇప్పటివరకు 6,500 మందికి ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామన్నారు. పాఠశాల దశలోనే దొరికే స్నేహితులు ప్రాణమిత్రులుగా ఉంటారని పేర్కొన్నారు.

**ఎంత ఎదిగినా 'ఒరేయ్' అని పిలిచే హక్కు ఆయనకే**

?సీఎం, మంత్రి, డీజీపీ ఇలా ఎంత పెద్ద పదవిలో ఉన్నా.. 'ఒరేయ్' అని ఆప్యాయంగా పిలిచే హక్కు ఒక్క గురువుకే ఉంటుందని మంత్రి గొట్టిపాటి ఉద్వేగంగా మాట్లాడారు. ఆదివారం ఆయన తన జీవితంలో జరిగిన ఓ సంఘటనను పంచుకున్నారు. "మంత్రి అయ్యాక ఓసారి మీటింగ్‌లో ఉండగా వరుసగా 4 సార్లు ఫోన్ వచ్చింది. బయటకు వచ్చి లిఫ్ట్ చేస్తే.. 'ఏరా రవి బాగున్నావా.. మంత్రివయ్యావ్ జాగ్రత్తగా పనిచేయాలి' అన్నారు. ఎవరని అడిగితే 'నేను మీ తెలుగు మాస్టర్‌ని' అని చెప్పారు. ఆ పిలుపులో ఉన్న ఆప్యాయత వెలకట్టలేనిది" అని మంత్రి తెలిపారు. స్కూల్ స్నేహితులు జీవితాంతం తోడుంటారని పేర్కొన్నారు.

**ట్రాఫిక్ కానిస్టేబుల్ కు సెల్యూట్**

అనంతరం అద్దంకిలో పర్యటించిన మంత్రి.. విధి నిర్వహణలో అంకితభావం చాటుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆరుద్ర శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. భవాని సెంటర్లో ట్రాఫిక్ ను సమర్థవంతంగా నియంత్రిస్తున్న ఆయనను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "ఎండనకా, వాననకా కష్టపడుతున్న మీరే రియల్ హీరో.. మీ సేవలకు సెల్యూటు అంటూ ప్రశంసించారు. శ్రీనివాసరావు నిబద్ధత మిగిలిన ఉద్యోగులకు ఆదర్శమని కొనియాడారు.

**పలువురికి పరామర్శ**

కొరిశపాడు మండలం, మేదరమెట్లలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఖాదర్ భాషా (కంపౌండర్ భాషా) నివాసానికి వెళ్లిన మంత్రి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అద్దంకి స్టేట్ బ్యాంక్ కాలనీలో ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న సీనియర్ అడ్వకేట్ నాదెండ్ల దశరథ రామయ్యను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

---



## అమరావతి విధ్వంసం, పోలవరం విచ్ఛిన్నం కోరే ఏకైక తెలుగు వ్యక్తి జగనే : ప్రత్తిపాటి

**-తనకు తాను తెలుసుకోడు... ఎవరైనా చెబితే వినడు.. ప్రజలు మెచ్చేది కాదంటాడు... చంద్రబాబు చేసేది తప్పంటాడు.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటాడు.. అతడే జగన్ : ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 11 :
చిలకలూరిపేట: అమరావతి విచ్చిన్నం, పోలవరం విధ్వంసం, ఆంధ్రుల నాశనాన్ని కోరే ఏకైక తెలుగువ్యక్తి జగన్ మాత్రమే. పరిపాలన... సంక్షేమం.. ప్రజాభిప్రాయాలపై స్పష్టత లేని ఏకైక నాయకుడూ ఆయనే. మంచిని సహించలేని తనం.. అభివృద్ధిని స్వాగతించలేని జగన్ నైజం చూస్తుంటే..ఆయన శరీరంలో రక్తమాంసాల స్థానంలో కుట్ర, కుతంత్రం, అసూయ, అహంకారం నిండి ఉన్నాయేమో అనే సందేహం కలుగుతోంది.

**రీకాల్ అవకాశం లేకే ప్రజలు ఐదేళ్లు జగన్ ను భరించారు.**

రాజధాని అమరావతిపై జగన్.. వైసీపీ వైఖరి ఆదినుంచీ వివాదాస్పదంగానే ఉంది. 2014, 2019 ఎన్నికల వేళ అమరావతికి జై కొట్టారు.. మా నాయకుడు ఇల్లు కట్టుకుంటున్నాడు.. అమరావతిని పూర్తిచేస్తాడని ఊదరగొట్టారు.....అధికారంలోకి రాగానే మూడు ముక్కలాట ఆడారు,. ప్రజలు ముంచేస్తారనే భయంతో చివరకు.విశాఖ జపం మొదలెట్టారు. నిండా మునిగినా ఇప్పటికీ అవగాహనా లేమితో అవస్థలు పడుతున్నారు. ప్రజా రాజధాని అమరావతిపై జగన్..ప్రధాన వైసీపీ నేతల వ్యాఖ్యలు గజిబిజి మేళం.. గందరగోళం అన్నతీరుగా ఉన్నాయి. ఇంత అస్పష్టత.. అవగాహనా రాహిత్యం.. అజ్ఞానం. ఉన్న రాజకీయ నాయకుడు ప్రపంచంలోనే లేరు. తనకు తాను తెలుసుకోడు... ఎవరైనా మంచి చెబితే వినడు.. ప్రజలు మెచ్చేది కాదంటాడు... చంద్రబాబు చేసేది తప్పంటాడు.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటాడు.. అతడే జగన్. ఇంతటి విభిన్న మనస్తత్వం..విపరీత స్వభావం.. వికృత పోకడలున్న నాయకుడిని భరిస్తున్న వైసీపీనేతల్ని చూస్తే జాలేస్తోంది. రీకాల్ అవకాం లేకనే రాష్ట్రప్రజలు ఐదేళ్లు జగన్ ను భరించారు.. ఉండుంటే ఐదురోజులకే దండంపెట్టి సాగనంపేవారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.




## ఘనంగా ముగిసిన కూడార్రై మహోత్సవాలు

**-శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ దేవాలయంలో ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు**

పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 11=
కారంపూడి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో డిసెంబర్ 16 నుండి జనవరి 16 వరకు జరిగే ధనుర్మాసంలోని భాగంగా 11/1 /20266న అనగా ఆదివారం రోజున 27వ పాశురము అనగా గోదాదేవి మహోత్సవం చాలా ఘనంగా నిర్వహించబడినది ఈ కూడార్రై మహోత్సవంలో గ్రామ ప్రజలు మరియు మహిళా భక్తులందరూ కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి యొక్క పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి న అన్నప్రసాదాన్ని స్వీకరించి ధనుర్మాదంలోని భాగంగా గోదాదేవి రంగనాయకుల స్వామి ఇష్టమైన గోదాదేవి ఇష్టమైన ఆ కృష్ణభగవాని విగ్రహములు దాతలకు ఇవ్వబడినవి ఈ కార్యక్రమము ఎంతో ఘనంగా అద్భుతంగా నిర్వహించబడినది. అలాగే మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరు కూడా అన్న ప్రసాదాన్ని స్వీకరించి వెళ్లారు ఈ కార్యక్రమము నిర్వహించిన వారు ఆలయ అర్చకులు శ్రీ కొమందూరి సత్యనారాయణ చార్యులు గారు మరియు చెన్నకేశవ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ బడి గొడుగుల లక్ష్మీనారాయణ , గ్రామ పెద్దలు, భక్తులు, దాతలు నిర్వహించారు

## అందుబాటులో నికి ఘన వ్యర్ధాల నిర్వహణ కేంద్రం



భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 11:
మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ పరిధి నందు స్వచ్ఛ సంక్రాంతి లో భాగంగా గ్రామంలో ఉన్న గార్బేజ్ మొత్తం తొలగించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి భదావత్ మాంజీ నాయక్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో భట్టిప్రోలు..చావలి రోడ్డులో గల ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రం(ఎస్ డబ్ల్యూ పిసి) షెడ్ వద్ద గల చెత్తను అంతా తొలగించి వేరే ప్రదేశాలకు తరలించడం జరిగిందన్నారు.(ఎస్ డబ్ల్యూ పిసి)షెడ్ ను కూడా ఫంక్షనాల్టిలోకి తీసుకురాటానికి సన్నద్ధాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఈ నెల చివరి లోపుగా భట్టిప్రోలు గ్రామపంచాయతీలోని షెడ్ ను ఫుల్ ఫంక్షనాలిటీ లోకి తెచ్చి వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈవో నాయక్ తెలిపారు.అందులో భాగంగా గ్రామంలో ఎక్కడా కూడా చెత్త లేకుండా చేయటానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.




## భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గము..



జిల్లాఅధ్యక్షులు తురకా రామారావు చేతులు మీదగా పలువురికి నియామక పత్రాలు అందజేత.
జిల్లా:ఉపాధ్యక్షులుగా. కామేపల్లి వెంకటేశ్వర్లు, మేకల మాధవ్,
మునగంటి రాఘవాచారి, ప్రధాన కార్యదర్శిలుగా,ముద్రబోయిన
నాగరాజు, నల్లిబోయిన సాయికృష్ణ, కార్యదర్శులుగా, కానుమోలు
సురేష్, గంజిరుపల్లి సాంబశివరావు, ధవళేశ్వరపు వెంకటరమణ,
మన్నెం అంకమ్మ,, కోశాధికారి కాసినబోయిన శ్రీనివాసరావు,
ఐటీ సెల్:కన్వీనర్ జూపల్లి ఆదిత్య, సోషల్ మీడియా కన్వీనర్
పేరేచర్ల గోపి, మీడియా కన్వీనర్ వంకాయలపాటి మోహనబాబు,
కార్యవర్గ సభ్యులుగా, పిడతల నాగమల్లేశ్వరరావు, అమరావతి
సుబ్రహ్మణ్యం, యెనుమల రాంబాబు, మితుకుల్లా శ్రీనివాస్,జల్లెడ శ్రీనివాస్, తోలుచురు గోపి, ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు , ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్ కుమార్ , జోనల్ 2 ఇన్చార్జి శ్రీ తులిమిల్లి రామకృష్ణ , రాష్ట్ర మీడియా కన్వీనర్ రాకేష్ జి తదితరులు పాల్గొన్నారు






## హైవెండ్ లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు.
## -అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి11
గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి పర్వదినంగా జరిగే సంస్కృతి, సాంప్రదాయాలు పలురకాల క్రీడలు విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లుగా ప్రయోగాత్మకంగా చూయించి సంక్రాంతి సంబరాలలో విద్యార్థులను భాగస్వాములను చేసి వేడుకలను ఘనంగా నిర్వహించామని హైవెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా పాఠశా ల ప్రాంగణంలో ఆదివారం భోగిమంటలు వేయటం, చిన్నారులు నృత్యం చేయటం, చిన్నారు లు అందరు పోటీపడి గాలిపటాలు ఎగురవేయటం ,బొమ్మల కొలువును ఏర్పాటు చేయటం ,పశువుల పాకలు, ఎడ్లబండ్ల ఏర్పాటు, హరిదాసుల వేషధారణ, సాంప్రదాయ కోడిపందాలు, చిన్నారులచే డ్యాన్స్, పాటలపోటీలు, బొమ్మల తయారి, మెంతి మొలకలతో సంక్రాంతి సంబ రాలు ఏర్పాటు చేయటం తదితర కార్యక్రమాలను హైవెండ్ లో ఘనంగా నిర్వహించారు. వి ద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ లతో తల్లిదండ్రులను, చూపరులను అలరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన పలుపోటీలలో విజేతలకు డైరెక్టర్లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలను డైరెక్టర్స్ చాందిని, వెంకటజ్యోతి, సాయిమహేంద్రబాబు, ఆంజనేయప్రసాద్, ఛైర్మన్ ఉదయచంద్రరావులు పర్యవేక్షించారు.

## కుటమినేతల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కరపత్రమును ఆవిష్కరించిన..
## నరసరావుపేట.ఎంపీ లావు , మాచర్లఎమ్మెల్యే జూలకంటి

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో సంక్రాంతి పండుగ పరిష్కరించుకొని 14. 1 .2026 భోగి రోజున ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో కీర్తిశేషులు సంగినేడి ధనుంజయరావు సేవా ట్రస్ట్ వారి కుమారుడు సంగిరెడ్డి బాలకృష్ణ ఆధ్వర్యంలో భోగి రోజున అంకాలమ్మ గుడి సెంటర్లో మధ్యాహ్నా 3 గంటలకు ముగ్గులు పోటీ జరుగును, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే పల్లెలో కుటుంబంలో అందరూ కలిసి మూడు రోజులు పండగను ఆనందంగా జరుపుకుంటారని రైతులంతా సుభిక్షంగా ఉండాలని మాట్లాడారు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు భావితరాలకు, మన పండుగ మన సంస్కృతి అందిద్దామని ఇంటి ముందు ముగ్గులతో పిండి వంటలతో అందరూ సుభిక్షంగా ఉండాలని మాట్లాడారు ఈ ముగ్గుల పోటీ కరపత్రము ఆవిష్కరణకార్యక్రమంలో సంగినేడి. బాలకృష్ణ, నాగేండ్ల రామారావు, భవిరిశెట్టి. రామారావు, గణితి అమరయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, పలిశెట్టి రాఘవ,పలిశెట్టి కొండ, తోట నరసింహారావు, జక్క నరసింహారావు, పలిశెట్టి. శ్రీను, పురం శెట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిన శీను, పలిశెట్టి హనుమంతరావు, పెనుగొండ బ్రహ్మం,చింతపల్లి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు




## రేనాటి వీరుడు వడ్డే ఓబన్న నివాళులర్పించిన
## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్..



పెన్ పవర్, గుంటూరు, జనవరి, 11.
బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సమరయోధుడు వడ్డే ఓబన్న అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ భారతదేశ ఆక్రమణకారులకు వ్యతిరేకంగా పోరాడిన ఒక ప్రసిద్ధ యోధుడు ఓబన్న అని కొనియాడారు. భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం కంటే దశాబ్ద కాలం ముందే బ్రిటిష్ పాలకుల పాలనను గడగడలాడించిన ధీశాలి అని చెప్పారు. రేనాటి వీరుడిగా వడ్డే ఓబన్న గుర్తింపు పొందారని తెలిపారు. వడ్డే ఓబన్న జయంతిని కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఓబన్న చిన్నతనం నుంచే పోరాటాల వైపు నడిచారని చెప్పారు. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ రైతులపై విధించిన అధిక పన్నులు, గ్రామ రక్షకుల వ్యవస్థ రద్దు, ఉయ్యాలవాడ వంశానికి అందాల్సిన భరణం నిలిపివేయడం వంటి చర్యలకు వ్యతిరేకంగా ఓబన్న గళమెత్తారని వివరించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అత్యంత నమ్మకస్తుడైన మిత్రుడిగా, ఆయన సైన్యానికి సర్వ సైన్యాధ్యక్షుడిగా ఓబన్న బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ఓబన్న పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు

## ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్

# నూతన కార్యవర్గ ఎన్నిక....

### -మండల అధ్యక్షులుగా దౌలత్ ఖాన్ ఏకగ్రీవం... -ఉపాధ్యక్షులుగా కే. ప్రభాకర్ నాయుడు,
### -గౌరవ అధ్యక్షులుగా శరత్ బాబును ఎన్నుకోవడం జరిగింది





గూడూరు పెన్ పవర్,
గూడూరు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన అధ్యక్షులుగా దౌలత్ ఖాన్ ను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గూడూరు పట్టణంలో ఆదివారం ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు ఎపిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. గోరంట్లప్ప జిల్లా సీనియర్ నాయకులు టి. జి ప్రసాద్, చంద్రమోహన్, శివకుమార్ ,హుస్సేన్ హాజరయ్యారు. రాష్ట్ర మరియు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా వార్త విలేఖరి దౌలత్ ఖాన్, ఉపాధ్యక్షుడిగా ప్రజాశక్తి విలేఖరి ప్రభాకర్ నాయుడు, గౌరవ అధ్యక్షులుగా సూర్య విలేకరి శరత్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా పల్లె వాణి బ్యూరో ఇన్చార్జ్ కిరణ్ కుమార్, మహబూబ్ బాషా, అబ్దుల్లా, ఇస్మాయిల్ ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా ఇసాక్ భాషా, మిన్నెల్ల, రాజశేఖర్, తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ విలేకర్ల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తరపున పోరాటాలు జరపాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మండలంలో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రతి విలేకరి తమ వృత్తికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర జిల్లా అధ్యక్షులను విలేకరులు ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను రాష్ట్ర జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు అధ్యక్షులు

## భట్టిప్రోలు ఘనంగా నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలు.

భట్టిప్రోలు పెన్ పవర్ జనవరి, 11:
మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో వేంచేసి ఉన్న శ్రీ జనార్ధన స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో 23వ వార్షిక ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 5 గంటలకు 10 సంవత్సరముల లోపుపిల్లలకు కృష్ణుడిగా,గోదాదేవిగా అలంకారాలు చేసి కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తిరుమల..తిరుపతి దేవస్థానములు దాస సాహిత్య ప్రాజెక్ట్ శ్రీ పద్మావతి,శ్రీనివాస భజన మండలి ఆర్గనైజర్లు తూ నుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్యారాణిల ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. కన్నెపిల్లలచే,మహిళల సామూహికంగా గొబ్బెమ్మ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను జనార్ధన స్వామి సేవా సమితి సభ్యులు మాటూరు లక్ష్మీ సుజాత కోట సంధ్యారాణి ఆత్మూరి భవాని గౌరవ సలహాదారు బూర్లే అరుణకుమారీలు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ముద్దుల నాగలక్ష్మి మాటూరు గృహలక్ష్మి,మానేపల్లి శైలజ,తూనుగుంట్ల కన్యాకుమారి,చెన్నగిరి శారద,మాటూరు స్వరూపారాణి,కోట యశోదాదేవి తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్ శివన్నను శాలువాతో సన్మానించిన బి ఎస్ ఎస్
## జిల్లా అధ్యక్షురాలు మానియర్ పల్లి నర్సమ్మ





పెన్ పవర్ జనవరి, 11: జహీరాబాద్)
ఝరాసంగం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన చింతల్ గట్టు శివరాజ్( శివన్న) కు బహుజన సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షురాలు మానియర్ పల్లి నర్సమ్మ శాలువాతో ఘనంగా సన్మానం చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ శివన్న బి ఎస్ ఎస్ అధ్యక్షులు గా పని చేసి పలువురి మన్నలను పొందిన నాయకులు శివన్న అని అన్నారు. అదేవిదంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోటి నర్సిములు జర్నలిస్ట్ లు మాణిక్ పటేల్ చందు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సచ్చిదానందమే పరమానందం

## కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ



పెన్ పవర్ జనవరి, 11: జహీరాబాద్,

మనిషి తాత్కాలిక సుఖాల కోసం వేంపర్లాడుతూ శాశ్వతమైన ఆనందాన్ని కోల్పోతున్నాడని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం జ్ఞానంతో కూడిన చింతన చేస్తూ సదా కృష్ణ భక్తిలో లీనమైనవారికి సచ్చిదానందం కలుగుతుందని అదే జీవన పరమానందమని పేర్కొన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన పాల్గొని ప్రవచించారు. మనిషికి ఉన్న ఇంద్రియాలు స్వీయ తృప్తి కోసం కాకుండా శ్రీకృషుడి సేవకోసం వినియోగించాలని సోదాహరణంగా వివరించారు. ఇంద్రియాలను విషాపూరిత సర్పాలతో పోలుస్తూ ఇంద్రియాలను కట్టడి చేసినపుడే భగవద్భక్తి యందు ప్రేరణ కల్గుతుందని తద్వారా దుఃఖలయానికి నెలవుగా ఉన్న ప్రపంచంలో మనిషి ఆనందంగా గడపవచ్చని సెలవిచ్చారు. సాంఖ్య యోగంలోని 58 వ శ్లోకాన్ని వివరిస్తూ తాబేలు ఏ రకంగా తనకు అవసరమున్నపుడే తన శరీర భాగాలను బయటకు తీస్తుందో అదేవిధంగా మనిషి తన అవసరార్థం ఇంద్రియాలను ఉపయోగించుకుంటూ సత్కర్మలను ఆచరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచం మొత్తం యుద్దానికి కాలు దువ్వుతున్నాయని అయితే ఇది చెడు పర్యావసనాలకు దారి తీస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. భవిష్యత్ తరాలకు ప్రభుపాదుల వారు అందించిన హితోపదేశాలు మానవాళి మనుగడకు దోహదపడే విధంగా ఉన్నాయని వాటిని అవగతం చేసుకొని ఆచరించడమే కృష్ణ భక్తుల కర్తవ్యమని బోధించారు. అంతకు ముందు రసరమ్యకర కీర్తనలు ఆలపిస్తూ మహీంద్రా కాలనీ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. కీర్తనలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ భక్తులు పారవశ్యంలో మునిగిపోయారు. భక్తుల కోలాహలాలమధ్య 189వ నగర సంకీర్తన వైభవంగా ముగిసింది



# కమనీయంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

పెన్ పవర్ జనవరి, 11:జహీరాబాద్,

జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ మందిరం ప్రాంగణంలో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి శ్రీ రంగనాథుల కళ్యాణం ఆదివారం నాడు కమనీయంగా సాగింది. ఆండాళ్ స్వరూపమైన గోదాదేవి శ్రీకృష్ణుడినే పరిణయం చేసుకోవాలనే తలంపుతో తన జీవిత సర్వస్వం అంకితం చేసినందుకు గాను ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మహేశ్వరి సమాజ్ మహిళా భక్త బృందం గోదాదేవి శ్రీరంగనాథ్ లను అందంగా అలంకరించి పరిణయ వేదికను ఏర్పాటు చేశారు. గోదా రంగనాథుల కీర్తనలు ఆలపిస్తూ ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వధూవరులైన గోదా రంగనాథులకు పట్టు వస్త్రాలను సమర్పించి అట్టహాసంగా కళ్యాణం జరిపించారు. కమనీయంగా సాగిన ఈ వేడుకల్లో మహేశ్వరి మహిళా సమాజ్, హనుమాన్ మందిరం ఆలయ కమిటీ, నగర సంకీర్తన బృందం పాల్గొనగా, భక్తులకు మహాప్రసాదాన్ని అందజేశారు.

# హుగ్గెల్లిలో ఘనంగా 154వ పల్లె సంకీర్తన



పెన్ పవర్ జనవరి, 11: జహీరాబాద్

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం 154వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామ ప్రధాన దేవాలయం శ్రీ ఆంజనేయ స్వామి మందిరం నుండి శోభాయాత్ర ప్రారంభమై గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ నినందిస్తూ భక్తి శ్రద్దలతో కీర్తనలు ఆలపించారు. చిన్నారులు, మహిళలు, పురుషులు సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తి పూర్వకంగా ఈ శోభయాత్రలో పాల్గొన్నారు. గ్రామ ప్రధాన కూడళ్ళలో భక్తులు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అనంతరం జహీరాబాద్ స్వస్తిక్ రెస్టారెంట్ యాజమాన్యం ప్రసాద వితరణ జరిపారు

# ఇందూరు గడ్డపై మానవ హక్కుల మహాసభ

## -ఎన్ హెచ్ ఆర్ సి. నిజామాబాద్ జిల్లా సమావేశం గ్రాండ్ సక్సెస్

## -హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య




పెన్ పవర్ నిజమాబాద్,జనవరి11:)

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు మాల్వేకర్ ధర్మేందర్ అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పేద ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా,బలమైన వేదికగా తయారైందని ఆయన అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులను ఈ సమాజంలో దోషులుగా చూపిస్తామని ఆయన అన్నారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ప్రతి భారత పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి శక్తిగా తయారైనప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర మీడియా కమిటీ సభ్యులు తీగల మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఆర్ సి. లో చేరి లీడర్ గా ఎదగాలని విద్యావంతులకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా అధ్యక్షులు ములకలపల్లి సాయి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను, పేపర్ ద్వారా తమ హక్కులను సాధించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇన్చార్జి వడ్ల సాయికృష్ణ, జగిత్యాల జిల్లా ప్రచార కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, జగిత్యాల పట్టణ అధ్యక్షులు, జిల్లా మీడియా కన్వీనర్ గుగ్గిళ్ళ సత్యనారాయణ, నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అధికార ప్రతినిధి సముద్రాల మాధురి, జిల్లా సలహాదారు రఘురాజు, జిల్లా ఉపాధ్యక్షులు వెనిగల్ల సురేష్, ఆర్ రవీందర్, బడే భారతి, జిల్లా ప్రచార కార్యదర్శి షేక్ గౌస్, చండాలియా నరేందర్, డాక్టర్ లింగాగౌడ్, నిజామాబాద్ నగర అధ్యక్షులు జే లక్ష్మణ్, ఫయాజనుద్దీన్, చింతకింది సంతోష్, సర్దార్ నరేందర్ సింగ్, దినేష్ కుమార్, తాటి శ్యాం కుమార్, శివకుమార్, కామారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి నియామక పత్రాలు అందించారు.

# జన్మదిన వేడుకల్లో యువ నేత ఉదయ్ శంకర్ పాటిల్




పెన్ పవర్ జనవరి, 11: రాయికోడ్

ఝరాసంగం మండలం ప్యారవరం గ్రామ పంచాయితీ సెక్రటరీ రాజకుమార్ కుమారుని జన్మదిన వేడుకలో పాల్గొన్న యువనాయకులు మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయికోటి నర్సింలు, డాక్టర్ జాన్ శ్రీకాంత్, కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, సాక్షి న్యూస్ రిపోర్టర్ రాజశేఖర్ ,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాంపూర్ ప్రకాష్,కొల్లూరు వార్డు సభ్యులు వై నగేష్,మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు, ఆశీర్వాదం,రాంపూర్ సంతు,సాగర్ తధితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## -యువ నేత ఉదయ్ శంకర్ పాటిల్



పెన్ పవర్ జనవరి, 11:ఝరాసంగం)

.గ్రామ మైదానంలో ఫ్రేడ్స్ లెవెల్ క్రికెట్ పోటీలు రెండు రోజులు పాటు కొనసాగాయి చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఝరాసంగం మండల యువ నేత ఉదయ్ శంకర్ పాటిల్ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామ యువకులు ఈ క్రికెట్ టోర్నీను నిర్వహించడం పట్ల హర్షవ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ కాంగ్రెస్ నాయకులు రాయికోటి నర్సిములు డాక్టర్ జాన్ శ్రీకాంత్, రాజాక్, అనిల్ శివ మౌలానా ఇస్మాయిల్ ఇమ్రాన్ ఖాజా, క్రికెట్ టోర్నీ నిర్వహకులు,గ్రామ ప్రజలు,క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు

# పదవుల కోసం కాదు – సేవే లక్ష్యంగా రాజకీయ ప్రస్థానం

## వార్డు--21 అభివృద్ధితో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న యువ నాయకుడు ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్...



పెన్ పవర్ జనవరి, 11: జహీరాబాద్

, ప్రజల పట్ల నిబద్ధతను మేళవించిన యువ నాయకుడిగా ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్ జహీరాబాద్ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. 2010లో బీటెక్ పూర్తి చేసిన ఆయన ప్రస్తుతం ఎల్ఎల్బీ చదువుతూ ప్రజాసేవ దిశగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. 2005 నుంచే విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నారు.

2019లో జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులలో వార్డు అధ్యక్షులు, కమిటీలను విజయవంతంగా ఏర్పాటు చేసి బలమైన సంస్థాగత నిర్మాణానికి పునాది వేశారు. అనంతరం 2020లో ఏఐఎంఐఎం జహీరాబాద్ టౌన్ అధ్యక్ష పదవికి పోటీ చేసి జాయింట్ సెక్రటరీగా ఎన్నికై నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించారు. 2023లో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన, అప్పటి నుంచి పార్టీ బలోపేతంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. కోవిడ్--19 మహమ్మారి సమయంలో ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్ చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించాయి. రేషన్ కిట్ల పంపిణీ, ఆహారం, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, అత్యవసర సహాయం అందిస్తూ పగలు--రాత్రి తేడా లేకుండా సేవలందించారు. అలాగే డెంగ్యూ నివారణ చర్యల్లో భాగంగా స్ప్రే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా జాబ్ మేళాను సహ--ఆయోజకుడిగా నిర్వహించారు.

**కాంగ్రెస్ పార్టీ వార్డు 21 టికెట్ ఆశిస్తున్న ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్--21 నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆశిస్తున్న ఆయన, టికెట్ లభిస్తే వార్డు అభివృద్ధినే తన ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల మెరుగుదలతో పాటు పేదల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

రాజకీయాలు పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్న ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్, వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కూడా చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు తానే స్వయంగా జోక్యం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనను వార్డు వాసులు ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వార్డు--21 టికెట్ ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్‌కే ఇవ్వాలని స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు గట్టిగా కోరుతున్నట్లు సమాచారం.

# నేడు రక్తదాన శిబిరం

పెన్ పవర్ జనవరి, 11: జహీరాబాద్,

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12న స్థానిక పద్మశాలి భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి యువజన సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది. సోమవారం ఉదయం 8.30 నుండి 1.00 వరకు రక్తదాన శిబిరం కొనసాగుతుందని, 60 సంవత్సరాలలోపు యువతీ యువకులు ఎవరైనా ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తం దానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదాతగా నిలుస్తారని శిబిరంలో రక్తదానం చేసినవారికి ధ్రువపత్రం కూడా జారీ చేయబడుతుందని వివరించింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు రావాలని పిలుపునిచ్చింది.

## మోస్ట్ వాంటెడ్ సుజుకి ఫస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్ 'ఇ-యాక్సెస్'ను విడుదల! కస్టమర్లకు బంపర్ ఆఫర్..



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సుజుకి మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ సుజుకి ఇ-యాక్సెస్ (Suzuki e-Access)ను కంపెనీ అధికారికంగా మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ స్కూటర్‌లో 3kWh కెపాసిటీ LFP బ్యాటరీని వాడారు. సాధారణ బ్యాటరీల కంటే ఇవి ఎక్కువ కాలం లైఫ్ ఇస్తాయని కంపెనీ చెబుతోంది. ఒకసారి ఫుల్ ఛార్జ్ చేస్తే 95 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. ఎండ, వాన, వాతావరణ మార్పులు తట్టుకునేలా ఈ బ్యాటరీని కఠినంగా పరీక్షించారు.ఇందులో ఉన్న 4.1ఎౡ మోటార్ 15చీఎ టార్క్ ఉత్పత్తి ఇస్తుంది. రోడ్డు పరిస్థితిని బట్టి వాడుకోవడానికి ఇందులో ఎకో, రైడ్-A, రైడ్-దీ అనే మూడు మోడ్‌లు ఉన్నాయి. బ్యాటరీ ఛార్జింగ్ తక్కువగా ఉన్నప్పుడు కూడా స్కూటర్ స్పీడ్ తగ్గకుండా వెళ్లేలా దీనిని తయారు చేసారు. వెనక్కి వెళ్లడానికి రివర్స్ అసిస్ట్ కూడా ఉంది.

స్కూటర్ బరువు తక్కువగా, బలంగా ఉండటానికి అల్యూమినియం బాడీని వాడారు. దీని వల్ల నడిపేటప్పుడు స్కూటర్ కంట్రోల్ తప్పకుండా ఉంటుంది. ఇందులో వాడిన బెల్ట్ సిస్టమ్ సుమారు 70వేల కిలోమీటర్ల వరకు లేదా 7 ఏళ్ల వరకు ఎలాంటి రిపేర్లు లేకుండా పనిచేస్తుందని సుజుకి హామీ ఇస్తోంది. దీని ధర ఢిల్లీ ఎక్స్-షోరూమ్ లో రూ.1.88 లక్షలు. ఇప్పటికే బుకింగ్స్ మొదలు కాగా.... మీరు ఫ్లిప్‌కార్ట్ లో కూడా ఈ స్కుటరును బుక్ చేసుకోవచ్చు. ఇంకా 7 ఏళ్లు లేదా 80వేల కిలోమీటర్ల వరకు ఎక్స్టెండెడ్ వారంటీ ఉచితంగా లభిస్తుంది.బై-బ్యాక్ ఆఫర్ కింద కొన్న మూడేళ్ల తర్వాత స్కూటర్ తిరిగి ఇచ్చేయాలనుకుంటే, అసలు ధరలో 60% రిటర్న్ ఇస్తామని కంపెనీ గ్యారెంటీ ఇస్తోంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్లతో పోలిస్తే సుజుకి ఇ-యాక్సెస్ ధర కొంచెం ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది.

## ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్ 2026: ఆఫర్ల జాతర షురూ.. షాపింగ్ ప్రియులకు పండగే..




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ ఈ-కామర్స్ సైట్ ఫ్లిప్‌కార్ట్ 2026 కొత్త ఏడాదిలో జరిగే అతిపెద్ద ఈవెంట్‌లలో ఒకటైన రిపబ్లిక్ డే సేల్‌కు రెడీ అవుతుంది. ఈసారి సేల్స్ జనవరి 17న ప్రారంభమవుతుండగా... మీరు ఫ్లిప్‌కార్ట్ ప్లస్ లేదా ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ సభ్యులైతే జనవరి 16న అంటే ఒక రోజు ముందే యాక్సెస్ లభిస్తుంది. ఎప్పటిలాగే ఈసారి కూడా స్మార్ట్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, హోమ్ అప్లియెన్సెస్ పై భారీ డీల్స్ ఆశించొచ్చు.

మీరు కొత్త స్మార్ట్‌ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తుంటే, ఈ సేల్ ద్వారా బెస్ట్ ఆఫర్స్, డిస్కౌంట్స్ పొందోచ్చు. గత కొన్నేళ్లు పరిశీలిస్తే, ఈ సేల్ సమయంలో భారీ డిస్కౌంట్లతో పాటు ఐఫోన్ ధర మరింత అవకాశం ఉంది. అంతేకాదు శామ్‌సంగ్, ఐకూ, పోకో, వివో వంటి కంపెనీల స్మార్ట్‌ఫోన్ల ధరలు చాల తగ్గుతాయి. పాత ఫోన్ తో కొత్త ఫోన్ కొనే ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉంటాయి.కేవలం స్మార్ట్ ఫోన్స్ మాత్రమే కాదు.. ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, బ్లూటూత్ స్పీకర్లు, ఇయర్‌బడ్స్, ఎలక్ట్రానిక్స్ ఒ హెూమ్ అప్లయన్సెస్ పై కూడా బంపర్స్ డిస్కౌంట్స్ ఉంటాయి. అలాగే ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు కొనేవారికి కూడా మంచి ఆఫర్లు ఉంటాయి.షాపింగ్‌ను మరింత చౌకగా మార్చడానికి ఫ్లిప్‌కార్ట్ కొన్ని బ్యాంక్ ఆఫర్లను కూడా ఇస్తోంది. వీటిలో ఎణఖీజ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై 10% ఇన్స్టంట్ డిస్కౌంట్, ఈజీ జువీ× ఫెసిలిటీ ఉంది. ఇతర కొన్ని బ్యాంక్ కార్డులపై 15% వరకు డిస్కౌంట్ లభించే అవకాశం ఉంది. 'రష్ అవర్ణ, 'జాక్‌పాట్ డీల్ణ పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చే స్పెషల్ ఆఫర్స్ కూడా ఉంటాయి.

## PSLV C62 రాకెట్ లాంచ్ కు కౌంట్ డౌన్.. కొత్త ఏడాదిలో ఇస్రో తొలి ప్రయోగం



**హైదరాబాద్ పెన్ పవర్:** PSLV C62 రాకెట్ ప్రయోగానికి సిద్దంగా ఉంది. ఏపీలోని శ్రీహరి కోట అంతరిక్ష కేంద్రం నుంచి సోమవారం (జనవరి 12) ఉదయం10.17 గంటలకు ఇస్రోౖూూఎ జ62 రాకెట్ ను ప్రయోగించనున్నారు.రాకెట్ ప్రయోగానికి అన్ని ఏర్పాటు పూర్తి చేశారు సైంటిస్టులు. రాకెట్ ప్రయోగానికి 24 గంటల ముందు ఆదివారం ఉదయం PSLV C62 రాకెట్ ప్రయోగానికి కౌంట్ డౌన్ ప్రారంభమయింది.

**వెహికల్ ఇన్సూరెన్స్**

2026లో చేపడుతున్న తొలి ప్రయోగం అని ఇస్రో చైర్మన్ నారాయణన్ అన్నారు.ౖూూఎ రాకెట్ ప్రయోగంలో ఇది 64వ ప్రయోగం అన్నారు. ఈ మిషన్ ద్వారా 8 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపుతున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 442 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించినట్లు నారాయణన్ తెలిపారు. ఇందులో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేసిన ఈవోఎస్--ఎన్1(అన్వేష్) ప్రధాన పేలోడ్‌అబశ్రీశ్రీ. ఇది మన దేశంలోని వ్యవసాయం, సిటీ మ్యాపింగ్, పర్యావరణ పర్యవేక్షణ, బార్డర్లలో వ్యూహాత్మక నిఘా వంటి రంగాల్లో సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. దీనికితోడు ఈ మిషన్‌అబ లో భారతీయ స్టార్టప్‌అబ లు, అకాడమిక్ సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు అభివృద్ధి చేసిన ఆయుల్ శాట్, ఎంవోఐ-1, కీస్ట్రెల్ ఇనీషియల్ డెమోన్ స్ట్రేటర్(కిడ్) వంటి ఆసక్తికరమైన 14 కో-ప్యాసెంజర్ పేలోడ్‌అబ లు కూడా ఉన్నాయి.

## SBI బ్యాంక్ పాత కస్టమర్లకు 2 లక్షలు ఇస్తుంది ! ఎందుకో తెలుసా..




**హైదరాబాద్ పెన్ పవర్:** కొన్నిసార్లు, మీకు అనుకోకుండా డబ్బు అవసరం అయ్యే పరిస్థితి రావచ్చు. అప్పుడు ఎక్కువగా మీరు ఫ్రెండ్స్, బంధువులు లేదా పరిచయస్తులను అడిగి డబ్బును తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. కానీ మీకు అవసరమైన మొత్తం ఎక్కువ ఉంటే ఎం చేయాలి..? ఇలాంటి పరిస్థితిలో పర్సనల్ లోన్ ఒక మంచి అప్షన్ కావచ్చు. మీకు దేశంలోనే అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SBI లో అకౌంట్ ఉంటే, మీ డబ్బు సమస్య వెంటనే పరిష్కరం అవుతుంది. మీ ఇన్స్టాగ్రామ్ లో SBI బ్యాంక్ కస్టమర్లకు రూ.2 లక్షలు ఇస్తుందనే వీడియోను చూసి ఉండవచ్చు. ఈ వీడియో నిజానికి SBI బ్యాంక్ RTXC (రియల్-టైమ్ ఎక్స్‌ప్రెస్ క్రెడిట్) ఆఫర్ గురించి, అయితే 2 లక్షలు మాత్రమే కాకుండా 35 లక్షల వరకు అందిస్తుంది. SBI ప్రత్యేక కస్టమర్ల కోసం ఈ రియల్-టైమ్ ఎక్స్‌ప్రెస్ క్రెడిట్ (RTXC) ఆఫర్ ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్ కింద కస్టమర్లు ౕూచీూ యాప్ ద్వారా 35 లక్షల వరకు పర్సనల్ లోన్ పొందోచ్చు. ప్రత్యేకత ఏమిటంటే ఈ లోన్ కి ఎటువంటి పేపర్స్ అవసరం లేదు.

**దరఖాస్తు విధానం:** మీరు మీ మొబైల్‌లోని ౕూచీూ యాప్‌ని ఉపయోగించి ఈ లోన్ కోసం ఈజీగా దరఖాస్తు చేసుకోవచ్చు. తరువాత మీరు మీ ఆధార్ ౕూని ఉపయోగించి ఇ-సైన్ చేయవచ్చు.

**వడ్డీ రేటు ఎలా ఉంటుంది:**

వడ్డీ రేట్లు 2 సంవత్సరాల MCLRతో లింకై మొత్తం లోన్ కాలానికి నిర్ణయించబడుతుంది.

ఈ ఆఫర్‌ను ఎవరు పొందవచ్చు: ఈ ఆఫర్ SBIలో సాలరీ అకౌంట్ ఉన్న కస్టమర్లకు మాత్రమే లభిస్తుంది. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం,

డిఫెన్స్, కార్పొరేట్ రంగాలలో పనిచేసే ఉద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. బ్యాంక్ ప్రకారం, CIBIL స్కోర్ చెక్ చేయడంతో పాటు, అర్హత, లోన్ ఆమోదంతో సహా అన్ని ప్రక్రియలు డిజిటల్‌గా జరుగుతాయి. అలాగే మీ ప్రతినెల ఆదాయం కనీసం రూ.15వేలు ఉండాలి. మీ జ×దీ×ూ స్కోరు 650 లేదా 700 కంటే ఎక్కువగా ఉండాలి.

## బ్రిటిష్ పాలన నుండి హరిత విప్లవం వరకు.. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు..



**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటిష్?వారు రాక పూర్వం భారతదేశంలో వ్యవసాయం, పరిశ్రమల మధ్య సమతౌల్యం ఉండేది. రెండూ పక్కపక్కనే అభివృద్ధి చెందేవి. బ్రిటిష్?వారి కాలంలో వారు అవలంబించిన విధానాల వల్ల గ్రామీణ చేతివృత్తులు, కుటీర పరిశ్రమలు క్షీణించాయి. పైగా గ్రామీణ పేదలను పీడించే ఒక జమిందారీ వర్గం అభివృద్ధి చెందింది. రైతు పండించిన పంటలో కొంత భాగాన్ని జమిందారీలు తీసుకుపోగా, వ్యవసాయదారుడికి జీవనాధార ఆదాయమే మిగిలేది. వ్యవసాయదారునికి పెట్టుబడి పెట్టడానికి వనరులు, ప్రోత్సాహకం రెండూ ఉండేవి కావు. ఫలితంగా స్వాతంత్ర్యానికి ముందు వ్యవసాయం జీవనాధార వ్యవసాయంగా ఉండేది. ప్రణాళికలు ముఖ్యంగా హరిత విప్లవం(1966) ప్రారంభమైన తర్వాత కొంతమంది వ్యవసాయదారులు వాణిజ్య ప్రాతిపదికన వ్యవసాయం చేపట్టారు.

**జాతీయాదాయంలో వ్యవసాయం వాటా**

మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో 2/3వ వంతు జాతీయ ఆదాయం వ్యవసాయం నుంచే వచ్చేది. పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలు, అవస్థాపనా సదుపాయాలు అభివృద్ధి కాకపోవడమే ఇందుకు కారణం. ప్రణాళికలు ప్రారంభించిన తర్వాత ద్వితీయ, తృతీయ రంగాలు అభివృద్ధి చెందడం వల్ల వ్యవసాయం వాటా తగ్గుతూ వచ్చింది. 1950--51లో జీడీపీలో వ్యవసాయం రంగం వాటా 53.1 శాతంగా ఉండేది. 1980--81 నాటికి 36 శాతానికి, 1990--91 నాటికి 29.6 శాతానికి తగ్గింది. ప్రస్తుత ధరలలో గత ఆరు సంవత్సరాల్లో జీవీఏలో వ్యవసాయ రంగం వాటా ఇలా ఉంది. ప్రస్తుత ధరల్లో 2022--23లో జీవీఏలో వ్యవసాయం అనుబంధ రంగాల వాటా 21.1 శాతం. జాతీయాదాయంలో వ్యవసాయం వాటా అనేది ఆర్థికాభివృద్ధికి ఒక సూచీగా గుర్తిస్తారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయం నుంచి తక్కువ వాటా వస్తుంది.

**ఉపాధిలో వాటా**

1950--51లో మొత్తం ఉపాధిలో వ్యవసాయంపై ఆధారపడ్డ వారి శాతం 72. అంటే 3/4 వంతు వ్యవసాయంపైనే ఆధారపడ్డారు. 2011 జనాభా లెక్కల నాటికి 54.6 శాతానికి తగ్గింది. ఎన్ఎస్ఎస్ఓ వారి 27వ రౌండ్ (1972--73)లో 73.9 శాతం వ్యవసాయంపై ఆధారపడగా 68వ రౌండ్ (2011--12) నాటికి వ్యవసాయంపై ఆధారపడే వారి శాతం 48.9 శాతానికి తగ్గింది. ఇతర రంగాలు సరిపడినంతగా ఉపాధి కల్పించకపోవడం వల్ల పెరిగే జనాభా వ్యవసాయం పైనే ఆధారపడాల్సి వస్తుంది. ఫలితంగా వీరి ఉపాంత ఉత్పాదకత 0 లేదా సున్నాకి సమీపంగా ఉంటుంది. అందుకే అల్ప ఉద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఏర్పడుతుంది.

**వృద్ధిరేటు**

ప్రముఖ ఆర్థికవేత్త రంగరాజన్ పేర్కొన్నట్లు వ్యవసాయ రంగంలో ఒక శాతం వృద్ధిని సాధిస్తే అది పారిశ్రామిక ఉత్పత్తిని 0.5 శాతం, జాతీయాదాయ వృద్ధిరేటును 0.7 శాతానికి పెంచుతుంది. అందుకే 12వ ప్రణాళికలో జీడీపీ వృద్ధి 8 శాతం సాధించాలి అంటే వ్యవసాయ రంగం 4 శాతం వృద్ధిని సాధించాలని నిర్దేశించారు. అయితే, సాధించింది 2.86 శాతం. అయితే, 2022--23లో 3.3 శాతం అంచనా వేయడమైంది. ఏ సంవత్సరంలో అయితే వ్యవసాయ రంగంలో మంచి వృద్ధిని సాధించగలమో ఆ సంవత్సర జీడీపీ వృద్ధి కూడా మెరుగ్గా ఉంటుంది.

**గ్రాస్ క్యాపిటల్ ఫార్మేషన్**

ఆర్థికాభివృద్ధికి మూలధన కల్పన అవసరం. మూలధన కల్పన రేటు పెరగకపోతే ఆర్థికాభివృద్ధిని సాధించలేం. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అతి పెద్ద పరిశ్రమ వ్యవసాయం. మన దేశంలో అతి పెద్ద ప్రైవేట్ రంగం కూడా వ్యవసాయమే. కాబట్టి మూలధన కల్పన రేటు పెంచడంలో వ్యవసాయం ముఖ్యపాత్ర పోషిస్తుంది. వ్యవసాయ రంగంలోని మిగులును పొందడానికి వ్యవసాయం నుంచి వ్యవసాయేతర రంగానికి శ్రమ, మూలధనం తరలించాలి. వర్తక నిబంధనలు వ్యవసాయానికి అనుగుణంగా మార్చడం వల్ల విధానాలు అమలుపర్చాలి. ప్రస్తుత ధరల్లో జీసీఎఫ్?లో వ్యవసాయం అనుబంధ రంగాల జీసీఎఫ్ వాటా 2021--22 నాటికి 8 శాతానికి పెరిగింది. స్థూల మూలధన కల్పనలో వ్యవసాయ అనుబంధరంగాల వాటా తగ్గుతూ వస్తున్నది.

**ఆహార ధాన్యాల సరఫరా**

భారత్ వంటి అధిక జనాభా గల దేశాల్లో ఆహార ధాన్యాల డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ దేశాల్లో ఆదాయం తక్కువగా ఉండటంతో ఆహార వినియోగం తక్కువగా ఉంటుంది. తలసరి ఆదాయం పెరిగే కొద్దీ ఆహారానికి డిమాండ్ అంతకంటే ఎక్కువగా పెరుగుతుంది. అంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం ఆహారానికి అధికంగా ఉంటుంది. కాబట్టి పెరిగే జనాభాకు అవసరమైన ఆహార ధాన్యాలను సరఫరా చేయాల్సి ఉంది. లేకపోతే భారీ మొత్తంలో ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది.

**పారిశ్రామికాభివృద్ధి**

జాతీయ ప్రాధాన్యత కలిగిన కొన్ని పరిశ్రమలకు వ్యవసాయరంగమే ముడిపదార్థాలను అందిస్తుంది. ఉదా: వస్త్ర, జనపనార, పంచదార పరిశ్రమ, వనస్పతి పరిశ్రమ. వనస్పతి పరిశ్రమ ఎక్కువగా మహారాష్ట్రలోని ముంబయి, పుణెల్లో కేంద్రీకృతమై ఉంది. మొదటి వనస్పతి పరిశ్రమ ముంబయిలోనే ఏర్పడింది. చాలా చిన్న పరిశ్రమలకు వ్యవసాయమే ఆధారం.

ఉదా: చేనేత, రైస్, ఆయిల్ మిల్స్ మొదలైనవి. ఆహార ఉత్పత్తి ప్రక్రియ పరిశ్రమకు వ్యవసాయమే ఆధారం. వ్యవసాయం అభివృద్ధి చెందకపోతే ఈ పరిశ్రమలన్నీ వెనకపడతాయి. అయితే, ఈ మధ్యకాలంలో వ్యవసాయంపై ఆధారపడని పరిశ్రమలు అభివృద్ధి చెందుతూ వస్తున్నాయి. అంటే వ్యవసాయ ప్రాధాన్యత పరిశ్రమల్లో క్షీణత కనిపిస్తున్నది. భారతదేశంలో 2/3వ వంతు ప్రజలు గ్రామాల్లోనే నివసిస్తున్నారు. వీరి కొనుగోలు శక్తి పెరిగితే అది పారిశ్రామికాభివృద్ధికి ఉత్తేజం వస్తుంది.

**అంతర్జాతీయ వ్యాపారం**

చాలా సంవత్సరాలు వస్త్రాలు, జనపనార, తేయాకు మన దేశం నుంచి ఎగుమతి అయ్యే ఎగుమతులు ఆదాయంలో 50 శాతం అందించేవి. వీటితోపాటు జీడిపప్పు, పొగాకు, కాఫీ, వనస్పతి నూనెలు, పంచదార కూడా తర్వాత కాలంలో ఎగుమతి అయ్యాయి. దీనివల్ల ఎగుమతుల్లో కూడా 70 శాతం వరకు వ్యవసాయంపైనే ఆధారపడాల్సి వచ్చేది. ఇది వెనుకబాటుతనాన్ని సూచిస్తోంది. అయితే, ఆర్థికాభివృద్ధి జరిగే కొద్దీ ఉత్పత్తిలో వైవిధ్యం రావడంతో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు క్రమంగా తగ్గాయి.

## సామాజిక న్యాయం నుండి సహజ న్యాయం వరకు: భారత రాజ్యాంగ విలువల విశ్లేషణ..



**హైదరాబాద్ పెన్ పవర్:** జస్టిస్ అనే పదం రోమన్ పారిభాషికలోని జాస్టేషియా అనే పదం నుంచి ఉద్భవించింది. జాస్టేషియా అంటే కలపడం, బంధించడం లేదా సమానులను చేయడం అని అర్థంగా పేర్కొంటున్నాయి. సమాజంలోని వివక్షతలను బంధించే అన్నివర్గాలను కలుపుతూ అసమానతలను రూపుమాపడమే న్యాయం పరమార్థం.సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రజలందరికీ న్యాయాన్ని అందించడమే భారత రాజ్యాంగ లక్ష్యం. ఈ అంశాన్ని రాజ్యాంగ నిర్మాతలు రష్యా విప్లవం ఆధారంగా రూపొందిన రష్యా రాజ్యాంగం నుంచి గ్రహించారు. రాజకీయ న్యాయం: రాజకీయ న్యాయాన్ని అందించడం కోసం ఓటు హక్కు, పోటీ చేసే హక్కు, పదవులను చేపట్టడం, విమర్శ అనే రాజకీయ హక్కులను సమాన ప్రాతిపదికపై ప్రజలందరికీ కల్పించారు. సామాజిక న్యాయం: సామాజిక న్యాయం సాధించడం కోసం ప్రధానంగా రెండు చర్యలను చేపట్టారు. సాంఘిక విక్షను రూపుమాపడానికి అంటరానితనాన్ని నిషేధించడం, కట్టు బానిసత్వం, వెట్టి చాకిరీ, మనుషుల అక్రమ రవాణా, బాల కార్మిక నిషేధం వంటి చట్టాలను రూపొందించారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలను కల్పించారు. ఆర్థిక న్యాయం: ఆర్థిక న్యాయం కోసం ఉత్పత్తిదారులు, వినియోగదారుల సంక్షేమ చర్యలను చేపట్టడంతోపాటు పేదరికం, నిరుద్యోగం నిర్మూలించడానికి అనేక పథకాలను ప్రవేశపెట్టారు.ఎస్.లింగప్ప వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర మధ్య జరిగిన వ్యాజ్యంలో భారత సుప్రీంకోర్టు తీర్పునిస్తూ సామాజిక న్యాయం అనే అంశం సకారాత్మక దృక్పథన్ని కలిగి ఉంటుంది. భారతదేశంలో సామాజిక న్యాయాన్ని సాధించడానికి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు పరచాలి. అంటే ఈ పదం ప్రభుత్వాలకు మార్గదర్శకాన్ని చూపుతుంది.

**సహజ న్యాయ సిద్ధాంతం**

సహజ న్యాయం అనేది నైతికత, అంగీకారమైనదిగా ఉండాలి. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అవకాశాలను వినియోగించడానికి తోడ్పడేదిగా ఉండాలి. సహజ న్యాయం వ్యక్తి స్వేచ్ఛను, సమానత్వాన్ని పెంపొందించేదిగా ఉండాలని జస్టిస్ పి.డి. దినకరన్ వర్సెస్ జడ్జస్ ఎంక్వైరీ కమిటీ మధ్య జరిగిన వ్యాజ్యంలో 2011లో సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నది. కేసర్ ఎంటర్ ప్రైజెస్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ మధ్య జరిగిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ప్రభుత్వాలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా నియంతృత్వంతో వ్యవహరించ కుండా ఉండటానికి తోడ్పడేది అని పేర్కొన్నది.

## బుమ్రా, పాండ్య, అభిషేక్ కాదు.. వరల్డ్ కప్‌లో అతడే

# టీమిండియాకు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 వరల్డ్ కప్ కు నెల రోజుల కంటే తక్కువ సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. జట్టు అత్యంత పటిష్టంగా ఉండడంతో గత రెండేళ్లలో తిరుగులేని విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్తుంది. సొంతగడ్డపై ఆడుతుండడంతో ఇండియాపై అంచనాలు పెరిగిపోయాయి.

భారత జట్టు విజయావకాశాలపై టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాట్లాడాడు. వరల్డ్ కప్ లో ఇండియాకు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఎవరనే విషయాన్ని చెప్పుకొచ్చాడు. గంగూలీ మాట్లాడుతూ.. "సొంతగడ్డపై వరల్డ్ కప్ కంటే పెద్ద విషయం మరొకటి ఉండదు. భారత జట్టు ఎప్పుడూ నాకు ఫేవరేట్ జట్టు. ఇండియాకు బలమైన స్పిన్ ఎటాక్ ఉంది. వరుణ్ చక్రవర్తి ఫిట్ గా ఉంటే అతను టీమిండియా తరపున ప్రత్యర్థికి ప్రమాదంగా మారతాడు. భారత జట్టులో వరుణ్ మోస్ట్ వాల్యుబుల్ ప్లేయరు. అని గంగూలీ తెలిపాడు. వరల్డ్ కప్ కోసం ప్రకటించిన జట్టులో వరుణ్ చక్రవర్తితో పాటు కుల్దీప్ యాదవ్ , అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు.

**నెంబర్ వన్ టీ20 స్పిన్నర్ గా వరుణ్:**

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో తన నెంబర్ వన్ ర్యాంక్ ను మరింత పదిలం చేసుకున్నాడు. ఐసీసీ లేటెస్ట్ టీ20 ర్యాంకింగ్స్ లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ర్యాంకింగ్స్ లో 818 రేటింగ్ పాయింట్స్ తో ఎవరికీ అందనంత దూరంలో నిలిచాడు. రెండో ర్యాంక్ లో ఉన్న న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ 699 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు.

డఫీకి వరుణ్ చక్రవర్తికి మధ్య ఏకంగా 119 రేటింగ్ పాయింట్స్ ఉండడంతో వరుణ్ చక్రవర్తి నెంబర్ ర్యాంక్ మరికొన్ని నెలలపాటు సేఫ్ గా ఉండడం ఖాయంగా మారింది. వరల్డ్ కప్ లో నెంబర్ బౌలర్ గా వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగనున్నాడు.

# సరిగ్గా 300 పరుగులు చేసిన న్యూజిలాండ్... టీమిండియా ముందు భారీ టార్గెట్

- భారత్‌తో తొలి వన్డేలో న్యూజిలాండ్ భారీ స్కోరు
- 50 ఓవర్లలో 8 వికెట్లకు 300 పరుగులు చేసిన కివీస్
- 84 పరుగులతో డారిల్ మిచెల్ టాప్ స్కోరర్
- ఓపెనర్లు కాన్వే, నికోల్స్ అర్ధశతకాలు
- భారత బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ధ్, హర్షిత్‌కు రెండేసి వికెట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా ముందు 301 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది. టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా... కివీస్ బ్యాటర్లు సమష్టిగా రాణించారు. డారిల్ మిచెల్ (84) అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు ఓపెనర్లు డెవాన్ కాన్వే (56), హెన్రీ నికోల్స్ (62) అర్ధశతకాలతో రాణించడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 300 పరుగులు చేసింది.

ఇన్నింగ్స్ ఆరంభించిన కివీస్ ఓపెనర్లు కాన్వే, నికోల్స్ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ తొలి వికెట్‌కు 117 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ దశలో భారత్ కష్టాల్లో పడినట్లు కనిపించినా, బౌలర్లు పుంజుకొని వరుస విరామాల్లో వికెట్లు తీశారు. సెంచరీ భాగస్వామ్యం తర్వాత హెన్రీ నికోల్స్‌ను హర్షిత్ రాణా ఔట్ చేయగా, కాసేపటికే కాన్వే కూడా పెవిలియన్ చేరాడు.అయితే, నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన డారిల్ మిచెల్ భారీ షాట్లతో చెలరేగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా 71 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 84 పరుగులు చేశాడు. చివర్లో క్రిస్టియన్ క్లార్క్ (17 బంతుల్లో 24 నాటౌట్) వేగంగా ఆడటంతో కివీస్ స్కోరు 300 మార్కును అందుకుంది. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా తలో రెండు వికెట్లు పడగొట్టగా, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.

# భారత్‌తో వివాదం... ఇండియా-కివీస్ తొలి వన్డేలో బంగ్లాదేశ్ అంపైర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×), బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) మధ్య సంబంధాలు తీవ్ర ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న వన్డే మ్యాచ్‌కు బంగ్లాదేశ్‌కు

- ఇండియా, న్యూజిలాండ్ వన్డేకు థర్డ్ అంపైర్ గా షర్ఫుద్దౌలా
- ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఐపీఎల్ వివాదం నేపథ్యంలో ఈ పరిణామం
- ఇరు దేశాల బోర్డుల మధ్య ఉద్రిక్తతలను మరింత హైలైట్ చేసిన అంశం

చెందిన షర్ఫుద్దౌలా అంపైర్ థర్డ్ అంపైర్‌గా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.

**వివాదం ఇదే..**

ఐపీఎల్ 2026 వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తఫిజుర్ రహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) రూ.9.2 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, బంగ్లాదేశ్ లో హిందువులపై దాడుల నేపథ్యంలో... బీసీసీఐ సూచన మేరకు కేకేఆర్ అతడిని జట్టు నుంచి తప్పించడంతో ఈ వివాదం మొదలైంది. ఈ నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్ ప్రభుత్వం, తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలను నిషేధించింది. అంతేకాకుండా, భద్రతా కారణాలను చూపి, ఫిబ్రవరిలో జరిగే టీ20 ప్రపంచకప్‌లో తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరింది.

**తొలి వన్డేలో థర్డ్ అంపైర్‌గా..**

ఈ ఉద్రిక్తతల నడుమ, ఆదివారం గుజరాత్‌లోని వడోదరలో జరుగుతున్న భారత్–న్యూజిలాండ్ తొలి వన్డేకు బంగ్లాదేశ్‌కు చెందిన అంపైర్ షర్ఫుద్దౌలా ఇబ్నే షహీద్ సైకత్ థర్డ్ అంపైర్‌గా నియమితుడయ్యాడు. ఐసీసీ నిబంధనల ప్రకారం, సిరీస్‌లో పాల్గొనే దేశాలకు చెందని ఒక న్యూట్రల్ అంపైర్‌ను నియమించడం తప్పనిసరి. ఇందులో భాగంగానే షర్ఫుద్దౌలా ఈ మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. అతడు మార్చి 2024లో ఐసీసీ ఎలైట్ ప్యానెల్‌లో స్థానం సంపాదించిన తొలి బంగ్లాదేశ్ అంపైర్‌గా గుర్తింపు పొందాడు.

**సమంత బప్పు బొమ్మ సిరీస్**



# వాట్ నెక్స్ట్ హీరో అంటే అన్సర్ ఇదే!



హిట్ మెషిన్ అనీల్ రావిపూడి తదుపరి హీరోపై అప్పుడే చర్చ మొదలైంది. అనీల్ ఏ స్టార్ హీరోని డైరెక్ట్ చేస్తాడు? ఏ హీరో డేట్లు ఇస్తాడు? ఎలాంటి సినిమా చేస్తాడు? ఎప్పుడు మొదలు పెడతాడు? అన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. తాజాగా వీటిలో కొన్నింటిపై క్లారిటీ వచ్చేసింది. అనీల్ ఫలనా హీరోతోనే సినిమా చేయాలని ఇంకా డిసైడ్ అవ్వలేదు. తాను సిద్దం చేసుకున్న కథకు అప్పటికి ఏ హీరో ఖాళీగా ఉంటాడో చూసుకుని..ఆ స్టోరీ అతడి కి సెట్ అవుతుందంటే? ముందుకెళ్లిపోవడమే అన్నాడు. స్టోరీల పరంగా చూసుకుంటే? తనకు బాగా పట్టున్న జానర్లోనే సినిమా చేస్తాడు తప్ప ప్రయోగాలకు వెళ్లనన్నాడు.అనీల్ తో సినిమా అంటే అతడి సక్సెస్ ట్రాక్ చూసి ఏ స్టార్ హీరో అయినా ముందుకొస్తాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ హీరోలు ఖాళీగా ఉండాలి. అప్పుడే అది సాధ్యయమవుతుంది. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్లు అంతా బిజీగా ఉన్నారు. వాళ్లెవ్వరికీ అనీల్ తో పనిచేసే సమయం లేదు. మరో ఏడాదిన రెండేళ్లపాటు ఇదే సన్నివేశం ఉంటుంది. సీనియర్ హీరోలు వెంకటేష్, బాలకృష్ణ, చిరంజీవిలతో ఇప్పటికే పని చేసారు. ఇప్పట్లో వాళ్లతో మరో సినిమా చేసే అవకాశం లేదు. వీళ్లలో మిగిలిన సీనియర్ ఎవరైనా ఉన్నారా అంటే కింగ్ నాగార్జున ఒక్కరే.

ఆయనతో కూడా సినిమా చేస్తానని అనీల్ ప్రకటించాడు. కానీ అదెప్పుడు? అన్నది పక్కగా వెల్లడించలేదు. ప్రస్తుతం నాగార్జున హీరోగా రా కార్తీక్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఏడాది మిడ్లో ఈ చిత్రం రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే అనీల్ తదుపరి ప్రాజెక్ట్ నాగార్జున తో సెట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నాగార్జున ఇమేజ్ కు తగ్గ కథ సిద్దంగా ఉంది అంటే అనీల్ మరో ఆలోచన లేకుండా ముందుకెళ్లిపోతాడు. ఒకవేళ నాగార్జున మిస్ అయితే ? అందుకు ఆస్కారం ఉన్న హీరోలు ఎవరు అంటే? టైర్ -2 హీరోలకు ఛాన్స్ ఉంటుంది.నాగచైతన్య, రామ్, నితిన్, విజయ్ దేవరకొండ, అఖిల్, కల్యాణ్ రామ్ లాంటి స్టార్లతో ఛాన్సెస్ తీసుకోవచ్చు. కళ్యాణ్ రామ్ తో అనీల్ కు మరో సినిమా కమిట్ మెంట్ ఉంది. -పటాస్- సినిమాతో అనీల్ ని డైరెక్టర్ గా పరిచయం చేసింది కళ్యాణ్ రామ్ అన్న సంగతి తెలిసిందే. ఆ సినిమా విజయంతోనే అనీల్ ట్యాలెంట్ బయట పడింది. ఆ విజయం అనీల్ జీవితాన్నే మార్చేసింది. ఈ నేపథ్యంలో కళ్యాణ్ రామ్ కోసం అనీల్ మరోసారి రంగంలోకి దిగిన ఆశ్చర్యపో వాల్సిన పనిలేదు. -పటాస్- కి సీక్వెల్ గా -పటాస్ 2- చేయాలని అభిమానులు చాలా కాలంగా కోరుతున్నారు. నాగ్ తో సెట్ అవ్వకపోతే గనుక కళ్యాణ్ రామ్ తో ఛాన్సెస్ ఎక్కువగా ఉన్నాయి. మరి అంతిమంగా హిట్ మెషిన్ తో ఛాన్స్ ఏ హీరో అందుకుంటాడో చూడాలి.

**బీజ్ బ్లేజర్ ఫోటోషూట్ లో మిర్నా మీనన్ స్టన్స్**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com